# విశాల భారతి

25-07-2026

తెలుగు దినపత్రిక

www.vishalabharati.com
epaper.vishalabharati.com

శనివారం, హైదరాబాద్ సంపుటి:4 సంచిక: 200




## సింగరేణి ప్రయోజనాలే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం

- కొత్త బొగ్గు బ్లాకుల సాధనకు సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగాలి
- భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్, మణుగూరు ప్రకాశ్ ఖని ఓపెన్‌కాస్ట్ గనిని సందర్శన
- భద్రాద్రి పవర్ ప్లాంట్ టౌన్‌షిప్‌లో డి.ఏ.వి. పాఠశాల ప్రారంభం
- రాష్ట్ర విద్యుత్ రంగానికి సింగరేణి వెన్నెముక: మల్లు భట్టి విక్రమార్క

03




ఢిల్లీలో చోటుచేసుకున్న నీట్ ఆందోళనల తీవ్రతకు కేంద్ర ప్రభుత్వం దిగిరాక తప్పలేదు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో అత్యవసరంగా సమావేశమైన కేంద్ర మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. పోటీ పరీక్షల ప్రశ్నపత్రాలను లీక్ చేసినట్లు నిరూపణ అయితే పదేళ్ల వరకు జైలు శిక్షతో పాటు రూ.10 కోట్ల భారీ జరిమానా విధించేలా ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. ఈ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు ఐదు ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ కోర్టులు కేవలం 90 రోజుల వ్యవధిలోనే పూర్తి విచారణ ముగించి తుది తీర్పు ఇవ్వాల్సి ఉంటుంది. వీటిలో ఇప్పటికే ఒక కోర్టును ఢిల్లీలో ప్రారంభించగా, మిగిలిన నాలుగు కోర్టులను త్వరలోనే అందుబాటులోకి తీసుకురానున్నారు.

# నీట్‌గా పేపర్ లీకులు!

## పేపర్ లీకేజీలపై పదేళ్ల జైలు శిక్ష, రూ.10 కోట్ల జరిమానా నిబంధనలు

- కేసుల త్వరిత విచారణ కోసం ప్రత్యేకంగా ఐదు కోర్టుల ఏర్పాటు
- చట్టాల కఠినత్వం కంటే నేర నిరూపణ, అమలు వేగమే ప్రధాన సమస్య
- గల్ఫ్ దేశాలలో వేగవంతమైన శిక్షల వల్లనే నేరాల నియంత్రణ
- చట్టాల్లోని వెసులుబాట్లను దోషులు అనుకూలంగా మలుచుకుంటున్నారు
- రాజీనామాలు రాజకీయ లబ్ధికే కానీ వ్యవస్థాగత మార్పునకు ఉపయోగపడవు




**విశాలభారతి, జాతీయం:** త్వరలో ఈ నిబంధనలతో కూడిన బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టేందుకు ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. దేశంలో ప్రస్తుతం అమలులో ఉన్న చట్టాల ప్రకారం పేపర్ లీకేజీ కేసుల్లో దోషులకు 3 నుంచి 5 ఏళ్ల జైలు శిక్ష, రూ.10 లక్షల వరకు జరిమానా విధించే వెసులుబాటు ఉంది. సంఘటిత ముఠాలు లేదా కొందరు వ్యక్తులు సమూహంగా ఏర్పడి లీక్‌లకు పాల్పడితే 5 నుంచి 10 ఏళ్ల జైలు, రూ.1 కోటి జరిమానా విధించేలా సెక్షన్ 10 కింద నిబంధనలు ఉన్నాయి. అయినా కూడా దేశవ్యాప్తంగా లీకేజీలు ఆగుతున్న దాఖలాలు లేవు. గతంలో తెలంగాణలో గ్రూప్1, ఎఈఈ పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీ ఘటనలు లక్షలాది మంది నిరుద్యోగుల జీవితాలను రోడ్డున పడేసాయి. తాజాగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్, నెట్ పరీక్షల అక్రమాలు దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థులను ఆందోళనకు గురిచేసాయి. చట్టాలు ఉన్నప్పటికీ నేరం నిరూపణ కాకపోవడం, నిందితులకు తగిన శిక్షలు పడకపోవడమే ఈ పునరావృత అక్రమాలకు ప్రధాన కారణమని స్పష్టమవుతోంది. శిక్షా కాలం, జరిమానా మొత్తాలను ఎంత పెంచినా అమలు కానప్పుడు ఎటువంటి ప్రయోజనం ఉండదు. భారతదేశంలో మహిళల భద్రత కోసం నిర్భయ, దిశ, పోక్సో వంటి అత్యంత కఠినమైన చట్టాలు తెచ్చారు. గత ఐదేళ్ల డేటా పరిశీలిస్తే పోక్సో కేసుల్లో నేర నిరూపణ రేటు కేవలం 28 శాతంగా మాత్రమే ఉంది. దాదాపు 72 శాతం కేసుల్లో నిందితులు సాక్ష్యాధారాల లోపం వల్ల బయటపడుతున్నారు. చట్టాల్లో ఎంత తీవ్రమైన శిక్షలు రాసినా, నేరాన్ని నిరూపించడం న్యాయస్థానాల్లో అత్యంత సంక్లిష్ట ప్రక్రియగా మారింది. నిందితులు దర్యాప్తులోని లోపాలను, న్యాయపరమైన వెసులుబాట్లను ఆసరాగా చేసుకుని విచారణను ఏళ్ల తరబడి వాయిదా వేయిస్తున్నారు. దీనివల్ల బాధితులకు కాలయాపనతో కూడిన న్యాయమే లభిస్తోంది. శిక్ష పడుతుందనే భయం నేరస్థుల్లో పూర్తిగా నశించిపోతోంది. సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వంటి గల్ఫ్ దేశాలలో నేరాల రేటు అత్యల్పంగా ఉండటానికి కఠిన చట్టాల కంటే వేగవంతమైన విచారణే ముఖ్యం. అక్కడ నేరం జరిగిన కొన్ని వారాల్లోనే

మిగతా 2లో..

## ప్రతిపక్షంలో అలా.. పవర్‌లో ఇలా..!

- ఢిల్లీ నిరసనలపై కాంగ్రెస్ వైఖరి, తెలంగాణలో ఆంక్షల అమలు
- ఉద్యోగార్థులు, నిరుద్యోగ యువతపై పోలీసుల బలప్రయోగం
- జీవో నెం. 29 వివాదం, గ్రూప్ పరీక్షల వాయిదా డిమాండ్లు
- వివిధ సమ్మెలు, ధర్నాలకు హైకోర్టు అనుమతులు తప్పనిసరి కావడం
- సచివాలయ ముట్టడి, ఏక్ బెటాలియన్ ఆందోళనల తీవ్రత
- విపక్షాల విమర్శలు, పొలిటికల్ మైలేజ్ ఆరోపణలు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రాథమికమైనదని జాతీయ స్థాయిలో గళమెత్తుతున్న కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ రాష్ట్రంలో మాత్రం దానికి పూర్తి భిన్నమైన వైఖరిని ప్రదర్శిస్తున్నది. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరుద్యోగుల తరపున రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ నిరసనలు చేపట్టి అరెస్టులయ్యారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూ జాతీయ వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు విస్తృత ఆందోళనలు నిర్వహించాయి. ఇదే కాంగ్రెస్ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన రెండున్నరేండ్లలో 70,000 ఉద్యోగాలు ఇచ్చామని చెబుతున్నప్పటికీ, స్థానిక నిరుద్యోగుల అసంతృప్తి చల్లారలేదు. ప్రశ్నాపత్రాల లీకేజీలు, పరీక్షల వాయిదాల కోసం అభ్యర్థులు రోడ్డెక్కితే పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఢిల్లీలో హక్కుల గురించి మాట్లాడే నాయకులు, ఇక్కడ స్వయంగా నిరసనలను అణచివేస్తుండడం గమనార్హం. హైదరాబాద్ నగరంలోని దిల్‌సుఖ్‌నగర్,

మిగతా 3లో..

## కాక్రోచ్ ఉద్యమంలో కాక్రోచుల్లేరు

- నీట్‌కు, ఆర్టికల్ 370కి, ఖలిస్తాన్ నినాదాలకు ఏం సంబంధం?
- 58 ఏండ్ల యువకుల గురించి మేం మాట్లాడం
- నీట్ రాసిన విద్యార్థులంతా సంతోషంగా ఉన్నరు
- రాజు బలవంతుడైనప్పుడు దొంగలందరూ ఒకతాటిపైకి వస్తరు
- బీజేపీ ఎంపీ రఘునందర్‌రావు సంచలన వ్యాఖ్యలు

02





## కర్నాటకపై కన్నేసిన మల్లారెడ్డి కుటుంబం!

- మల్లారెడ్డి కుటుంబంలో మార్పులు
- ప్రీతి రెడ్డి బీజేపీలో చేరిక
- కర్ణాటక నుంచి పోటీకి రంగం
- బీఆర్ఎస్‌కు దూరంగా నేతలు
- మల్కాజిగిరి రాజకీయ సమీకరణాలు
- రాబోయే ఎన్నికలపై ఉత్కంఠ

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ రాజకీయ యవనికపై తనదైన శైలితో, సంచలన వ్యాఖ్యలతో నిరంతరం వార్తల్లో నిలిచే గులాబీ పార్టీ కీలక నేత, మేడ్చల్ శాసనసభ్యుడు, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి కుటుంబంలో రాజకీయ సమీకరణాలు అత్యంత వేగంగా మారుతున్నాయి. గులాబీ గూటికి దూరమవుతున్న సూచనలు స్పష్టంగా కనిపిస్తున్న తరుణంలో, ఈ కుటుంబం తమ భవిష్యత్తు రాజకీయం కోసం వేస్తున్న అడుగులు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

మిగతా 3లో..

## అప్పుడు అణచివేతలు.. ఇప్పుడు నీతులు?

### బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఉద్యోగ ప్రకటనలు

- నియామకాలపై విద్యార్థుల పోరాటాలను కఠినంగా అణచివేసింది.
- ఉస్మానియా విశ్వవిద్యాలయంలో లాఠీచార్జీలు, టియర్ గ్యాస్ ప్రయోగాలు
- ఇందిరాపార్కు వద్ద చారిత్రాత్మక ధర్నాచౌక్‌ను గతంలో ఎత్తివేసిన పాలకులు
- నీట్, పేపర్ లీకేజీ సమస్యలపై ఢిల్లీ పోలీసు చర్యలను ఖండిస్తూ సరికొత్త రంజెండా
- జంతర్ మంతర్ ఆందోళన వద్దకు తమ ఎంపీలు వెళ్లకపోవడంపై విమర్శలు
- రాబోయే శాసనసభ ఎన్నికల దృష్ట్యా కొత్త రాజకీయ వ్యూహాలు




**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పుడు ఒక రకమైన వైఖరిని ప్రదర్శించి, అధికారం కోల్పోయాక దానికి పూర్తిగా భిన్నమైన వైఖరిని అవలంబించడం కొన్ని రాజకీయ పార్టీల నైజంగా మారింది. మలిదశ ఉద్యమానికి నాయకత్వం వహించిన బీఆర్ఎస్ పార్టీ కూడా ఇప్పుడు ఇదే కోవలోకి చేరింది. గత పదేళ్ల పాలనలో ఉద్యోగాల భర్తీ, నియామకాల క్యాలెండర్, పరీక్షల నిర్వహణపై పోరాడిన యువతపై కఠిన చర్యలు తీసుకున్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం వేదికగా జరిగిన నిరసనలపై పోలీసులు విరుచుకుపడ్డారు. విద్యార్థుల ముందస్తు అరెస్టులు, నిరసన ప్రదర్శనలపై ఆంక్షలు నిత్యకృత్యంగా మారాయి. ప్రశ్నపత్రాల లీకేజీలు, పరీక్షల రద్దు వల్ల వేలాది మంది అభ్యర్థులు తీవ్ర మనోవేదనకు గురయ్యారు. గ్రూప్1 అభ్యర్థిని ప్రవల్లిక ఆత్మహత్య సమయంలో నాటి ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై సర్వత్రా నిరసనలు వ్యక్తమయ్యాయి. ఇప్పుడు ప్రతిపక్షంలోకి రాగానే విద్యార్థుల హక్కుల గురించి మాట్లాడటం రాజకీయ విశ్లేషకులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ గత కొన్నేళ్లుగా తీవ్ర వివాదాలకు కేంద్రబిందువుగా మారింది. 2016 జూలై నెలలో నిర్వహించిన ఈఏఎమ్‌సెట్2 వైద్య విభాగానికి సంబంధించిన ప్రశ్నాపత్రం ప్రింటింగ్ ప్రెస్ నుండి లీక్ కావడం పెద్ద కలకలం రేపింది. ఈ ఘటనపై సీఐడీ విచారణ జరిపి నివేదిక ఇచ్చాక ప్రభుత్వం ఆ పరీక్షను రద్దు చేసి

మిగతా 2లో..

## తొలి దశలో 7,680 ఇందిరమ్మ ఇండ్లు

- సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష
- తొలి దశలో 7,680 ఇండ్లు
- జనావాసాల పరిధిలోనే నిర్మాణం
- రూ.5 లక్షల భారీ సబ్సిడీ
- ల్యాండ్ కాస్ట్ ప్రభుత్వమే భర్తీ
- నిరుపయోగ స్థలాల గుర్తింపు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర రాజధాని ప్రాంతంలో నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత కీలకమైన ముందడుగు వేసింది. నిరుపేదలకు తొలి దశలో ఏడు వేల ఆరు వందల ఎనభై ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. జనావాసాల పరిధిలోనే ఆ ఇండ్లను నిర్మించాలని ఆయన ఉన్నతాధికారులను కచ్చితంగా ఆదేశించారు. శుక్రవారం నాడు క్యూర్ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ఉన్నతాధికారులతో ఒక సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించి ఎటువంటి ఉపయోగం లేకుండా

మిగతా 2లో..



## టికెట్ ఇప్పించి తప్పు చేశా!

- తుంగతుర్తి ఎమ్మెల్యేపై తీవ్ర ఆగ్రహం
- టికెట్ కోసం వందసార్లు ఇంటికి వచ్చారు
- బాధ్యత వహిస్తూ బహిరంగ క్షమాపణలు
- కార్యకర్తలు సంయమనం పాటించాలని విజ్ఞప్తి
- కాంగ్రెస్ పార్టీలో భగ్గుమన్న విభేదాలు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** రాష్ట్ర రాజకీయాలలో ప్రస్తుతం చోటుచేసుకుంటున్న పరిణామాలు ఎంతో ఆసక్తికరంగా మారుతున్నాయి. మటిరెడ్డి బ్రదర్స్‌పై తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాలలో తీవ్ర సంచలనం సృష్టించాయి. ఈ నేపథ్యంలోనే మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పందించారు. భువనగిరి వేదికగా మందుల సామేల్ చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో తాను అత్యంత కీలకమైన పాత్ర పోషించానని గుర్తు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి తాను అంకితభావంతో ఎంతో శ్రమించానని తెలిపారు. పార్టీ కోసం తాను చేసిన త్యాగాలను ఈ సందర్భంగా ఆయన నెరుకుతెచ్చుకున్నారు. నాయకుల మధ్య జరుగుతున్న మాటల యుద్ధం పార్టీ శ్రేణులలో కలవరం రేపుతోంది.

మిగతా 2లో..

# కాక్రోచ్ ఉద్యమంలో కాక్రోచుల్లేరు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న ఆందోళనలు కాక్రోచ్‌లు అలాగే విద్యార్థులు చేస్తున్నవి కావని బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. వాళ్లంతా సంఘ విద్రోహ శక్తులేనని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అండతో అలాగే విద్యార్థుల ముసుగులో యాభై ఏళ్లు పైబడిన కొందరు దేశద్రోహ శక్తులు ఈ ధర్నాలు చేస్తున్నారని ఆరోపించారు. వామపక్ష విద్యార్థి సంఘాలు అలాగే తుకుడే తుకుడే గ్యాంగ్ సభ్యులు దీని వెనుక ఉన్నారని వెల్లడించారు. ఖలిస్తాన్ మద్దతుదారులు కూడా ఈ ఆందోళనల్లో క్రియాశీలకంగా పాల్గొంటున్నారని తెలిపారు. నీట్ పరీక్షకు అలాగే ఆర్టికల్ మూడువందల డెబ్బైకి మరియు ఖలిస్తాన్ నినాదాలకు అసలు ఏం సంబంధం ఉందని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈమేరకు ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తీరుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దేశంలో అశాంతి సృష్టించేందుకే కొందరు కావాలనే ఇలాంటి కుట్రలకు తెరలేపుతున్నారని రఘునందన్‌రావు అభిప్రాయపడ్డారు. దేశంలోని విద్యార్థుల మీద ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఎంతో గౌరవం ఉందని ఎంపీ రఘునందన్‌రావు స్పష్టం చేశారు. పోలీసుల మీద దాడులు చేస్తూ అలాగే దేశ భద్రతకు ముప్పు తెచ్చే విధంగా ప్రవర్తిస్తున్న వారిని నిజమైన విద్యార్థులుగా ఎలా పరిగణిస్తామని ప్రశ్నించారు. ఇదంతా నరేంద్ర మోదీ మూడో విజయాన్ని అలాగే బీజేపీ ప్రభుత్వాన్ని చూసి ఓర్వలేక కొందరు చేస్తున్న కుట్ర మాత్రమేనని కొట్టిపారేశారు. యువతే దేశ శక్తి అని గట్టిగా నమ్మే మోదీకి మరియు బీజేపీకి విద్యార్థులపై ఎనలేని గౌరవం ఉందని పునరుద్ఘాటించారు. కానీ విద్యార్థుల పేరుతో దేశాన్ని విడగొట్టాలని చూసే విద్రోహ శక్తులను మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. దేశ సమైక్యతను దెబ్బతీసే ప్రయత్నాలను ప్రభుత్వం తీవ్రంగా తిప్పికొడుతుందని స్పష్టం చేశారు. యువతను తప్పుదారి పట్టించే శక్తుల నిజస్వరాలను ప్రజల ముందు ఉంచుతామని ఆయన పేర్కొన్నారు. అసలు ఇప్పుడు జరుగుతున్న ధర్నాల వెనుక అసలు అర్థం ఏమిటని రఘునందన్‌రావు నిలదీశారు. దేశంలో ఎక్కడా పేపర్ లీక్ కాలేదని కేవలం కొంతమంది వ్యక్తులు



పేపర్లు దొంగతనం చేశారని స్పష్టం చేశారు. కొన్ని ప్రత్యేక సంస్థలకు అలాగే కొద్దిమంది వ్యక్తులకు లబ్ధి చేకూర్చాలనే ఉద్దేశంతోనే ఈ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడ్డారని తెలిపారు. పేపర్లు లీకైనట్లు ఎక్కడా టీవీల్లో కానీ సోషల్ మీడియాలో కానీ ఎలాంటి అధికారిక సమాచారం రాలేదని గుర్తుచేశారు. ఈ ఘటనపై ఇప్పటికే ప్రత్యేక ఏజెన్సీలతో అత్యంత లోతైన విచారణ జరుగుతున్నదని వెల్లడించారు. యూనివర్సిటీ ప్రొఫెసర్లు సహా సుమారు పదిహేడు మందిని ఇప్పటివరకు పోలీసులు అరెస్టు చేశారని వివరించారు. నీట్ పరీక్షను రద్దు చేసి మళ్లీ పరీక్ష నిర్వహించామని గుర్తుచేశారు. ఆ పరీక్ష ఫలితాలు కూడా ఇప్పటికే వెలువడ్డాయని పేర్కొన్నారు. నీట్ రాసిన విద్యార్థులంతా ప్రస్తుతం ఎంతో సంతోషంగా ఉన్నారని రఘునందన్‌రావు తేల్చిచెప్పారు. జంతర్‌మంతర్ వద్ద జరిగిన ధర్నాలో అసలు నీట్ రాసిన విద్యార్థులు ఎవరైనా ఉన్నారా అని సూటిగా ప్రశ్నించారు. రాజు బలవంతుడైనప్పుడు దేశంలోని దొంగలందరూ ఒకే తాటిపైకి వస్తారని సామెతను ఉదాహరణగా చెప్పారు. ప్రస్తుతం దేశంలో జరుగుతున్న పరిణామాలు కూడా సరిగ్గా ఇదే విధంగా ఉన్నాయని ఆయన విశ్లేషించారు. దేశం దగ్గరి నుంచి అంతర్జాతీయ ప్రపంచ వేదికల వరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎల్లప్పుడూ యువ శక్తి గురించే గొప్పగా మాట్లాడారని తెలిపారు. కానీ యాభై ఎనిమిదేళ్ల వయసున్న కొందరిని చూసి మేము యువకులుగా పరిగణించలేమని ఎద్దేవా చేశారు. వారిని తాము ఎట్టి పరిస్థితుల్లోనూ యువకులు అనుకోవడం లేదని స్పష్టం చేశారు. ఈ ఆందోళనల వెనుక ఉన్న అసలు కుట్రదారులను ప్రజలు గమనించాలని కోరారు. కాక్రోచ్ ఉద్యమంలో అసలు కాక్రోచ్‌లు లేవని అలాగే విద్యార్థులు కూడా అసలు లేరని ఎంపీ రఘునందన్‌రావు పునరుద్ఘాటించారు. కేవలం సంఘ విద్రోహ శక్తులు మాత్రమే అక్కడ తిష్ట వేసి ఆందోళనలు చేస్తున్నాయని ఆరోపించారు. దేశంలో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని అస్థిపత్రం చేసేందుకే ఇలాంటి పన్నాగాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవాలని చూస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే ఇలాంటి నిరసనల పేరుతో డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. రాబోయే రోజుల్లో ప్రజలందరూ వీళ్ల అసలు నిజస్వరాలను గమనిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. దేశ అభివృద్ధిని కాంక్షించే ప్రతి ఒక్కరూ ఇలాంటి కుట్రలను తీవ్రంగా ఖండించాలని పిలుపునిచ్చారు. యువత ఎప్పుడూ దేశాభివృద్ధి కోసం ఆలోచించాలి కానీ ఇలాంటి స్వార్థ రాజకీయాలకు బలికావద్దని హితవు పలికారు. దేశంలోని మేధావులు అలాగే యువత ఈ కుట్ర రాజకీయాలను గమనించాలని రఘునందన్‌రావు కోరారు. స్వార్థ ప్రయోజనాల కోసం అమాయక విద్యార్థులను పావులుగా వాడుకోవడం చాలా దుర్మార్గమైన చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ అభివృద్ధికి అడ్డుతగులుతున్న శక్తులను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు అందరికీ ఉందని కానీ దేశద్రోహ శక్తులకు మద్దతు ఇవ్వడం సరైన పద్ధతి కాదని హితవు పలికారు. బీజేపీ ప్రభుత్వం ఎప్పుడూ దేశ భద్రతకు అలాగే యువత సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని మరోసారి స్పష్టం చేశారు. రాబోయే కాలంలో ఇలాంటి తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టడానికి పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రజలందరూ కేంద్ర ప్రభుత్వ విధానాలను స్వాగతించాలని కోరారు. దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిరంతరం శ్రమిస్తున్నారని ఆయన కొనియాడారు.

# తొలి దశలో 7,680 ఇందిరమ్మ ఇండ్లు

**మొదటిపేజీ తరువాయి**



పడి ఉన్న స్థలాలను వెంటనే గుర్తించాలని సూచించారు. జనావాసాలకు దగ్గరగా ఇండ్లు నిర్మిస్తే ప్రజలు తమ జీవనోపాధిని కోల్పోకుండా ఉంటారని ఆయన సుదీర్ఘంగా వివరించారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఈ సందర్భంగా తెలిపారు. ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి గుర్తించిన స్థలాల వివరాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో సీఎం మాట్లాడుతూ పోలీస్, రెవెన్యూ, రవాణా శాఖలకు సంబంధించి గుర్తించిన నిరుపయోగ స్థలాలను సేకరించాలని సూచించారు. ఆయా శాఖలకు వేరే ప్రాంతంలో ప్రత్యామ్నాయంగా తగిన స్థలాన్ని కేటాయించాలని ఆదేశాలు జారీ చేశారు. జనావాసాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ దూరంగా ఇందిరమ్మ ఇండ్లను కేటాయించవద్దని ఆయన హెచ్చరించారు. అలా దూరంగా నిర్మిస్తే ఉద్యోగ అలాగే ఉపాధి అవకాశాలు లభించక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతాయని పేర్కొన్నారు. అంతేకాకుండా ఆ నిర్మాణాలు పూర్తిగా నిరుపయోగంగా మారే ప్రమాదం ఉందని అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్కరూ నిత్యం వెళ్లే పని ప్రదేశాలకు తగినంత దగ్గరగా ఇండ్లు నిర్మించేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులో భాగంగా ఒక్కో ప్లాట్ దాదాపు ఐదు వందల ఇరవై ఎనిమిది చదరపు అడుగుల విస్తీర్ణంతో రూపకల్పన చేశారు. అలాగే నాలుగు వందల చదరపు అడుగుల కార్పెట్ ఏరియాతో ఈ ఇండ్లను పకడ్బందీగా నిర్మించనున్నట్లు సీఎం పేర్కొన్నారు. దీని ఒక్కో ఇల్లు నిర్మాణానికి దాదాపు పదకొండ లక్షల రూపాయల భారీ ఖర్చవుతుండటం గమనార్హం. ఇందులో ప్రభుత్వమే స్వయంగా ఐదు లక్షల రూపాయల భారీ సబ్సిడీని లబ్ధిదారులకు అందిస్తోందని వెల్లడించారు. మిగిలిన ఆరు లక్షల రూపాయలను మాత్రమే లబ్ధిదారుడి సొంత వాటాగా చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. అత్యంత ముఖ్యమైన విషయం ఏమిటంటే ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ల్యాండ్ కాస్ట్‌ను పూర్తిగా ప్రభుత్వమే భరిస్తోందని ఆయన వివరంగా వివరించారు. దీనివల్ల నిరుపేదలపై ఆర్థిక భారం పూర్తిగా తొలగిపోతుందని ప్రభుత్వం గట్టిగా విశ్వసిస్తోంది. తొలి విడతలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించబోయే ప్రాంతాల వివరాలను కూడా ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించింది. రాజేంద్రనగర్, మహేశ్వరం, శేరిలింగంపల్లి, ఇబ్రహీంపట్నం, మల్కాజ్‌గిరి అలాగే నాంపల్లి, ఖైరతాబాద్ నియోజకవర్గాల్లో ఈ పనులు వేగవంతం చేయనున్నారు. వీటితో పాటు జూబ్లీహిల్స్, కార్వాన్, బహదూర్‌పురా, అంబర్‌పేట్, కూకట్‌పల్లి, మేడ్చల్ ప్రాంతాలను కూడా జాబితాలో చేర్చారు. కుత్బుల్లాపూర్, సనత్ నగర్, సికింద్రాబాద్ కంటోన్మెంట్, మలక్‌పేట్ నియోజకవర్గాల్లో ప్రభుత్వం తొలి విడతలో ఈ ఇండ్లను నిర్మించనుందని అధికారికంగా వెల్లడించారు. సంబంధిత నియోజకవర్గాల పరిధిలో ఎటువంటి ఉపయోగం లేకుండా పడి ఉన్న ప్రభుత్వ స్థలాలను తక్షణమే గుర్తించే ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ప్రజాప్రతినిధులు కూడా ఈ ప్రక్రియలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ అత్యున్నత స్థాయి సమీక్షా సమావేశంలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ పాలుపంచుకున్నారు. వారితో పాటు ఆర్ అండ్ బీ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, డీజీపీ సీవీ ఆనంద్ హాజరయ్యారు. సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీలు ఎన్.శ్రీధర్, వి.శేషాద్రి, రెవెన్యూ సెక్రటరీ లోకేష్ కుమార్ ఈ భేటీలో పాల్గొన్నారు. హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, హౌజింగ్ స్పెషల్ సెక్రెటరీ వీపీ గౌతమ్ తమ అభిప్రాయాలను పంచుకున్నారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలతో పాటు ఇతర కీలక ఉన్నతాధికారులు సైతం ఈ సమావేశానికి హాజరై పలు అంశాలపై చర్చించారు. అర్హులైన నిరుపేదలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శక పద్ధతిలో ఇండ్ల కేటగిరీ ప్రక్రియ పూర్తి చేయాలని నిర్ణయించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు క్షేత్రస్థాయిలో వేగంగా పరిశీలనలు జరుపుతున్నారు. పేదలందరికీ గూడు కల్పించాలనే బృహత్తర సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోంది. అర్హత ఉన్న ప్రతి ఒక్క పేద కుటుంబానికి పారదర్శక పద్ధతిలో లబ్ధి చేకూర్చేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడా ఎలాంటి అవినీతికి తావులేకుండా పూర్తి పకడ్బందీగా ఈ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. త్వరలోనే పనులకు సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమాలు కూడా ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో పేదల జీవితాల్లో వెలుగులు నిండుతాయని ప్రభుత్వం ధీమా వ్యక్తం చేస్తోంది. ప్రతి నియోజకవర్గంలోనూ స్థానిక ఎమ్మెల్యేల సమక్షంలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ సజావుగా సాగేలా చూడాలని దిశానిర్దేశం చేశారు. నిరుపేదల సొంతింటి కల సాకారమయ్యే శుభఘడియలు త్వరలోనే రానున్నాయి.

# అప్పుడు అణచివేతలు.. ఇప్పుడు నీతులు?




**మొదటిపేజీ తరువాయి**

మళ్లీ నిర్వహించింది. అలాగే 2019 ఏప్రిల్ నెలలో వెలువడిన ఇంటర్మీడియట్ బోర్డు ఫలితాలలో తీవ్ర గందరగోళం నెలకొంది. మార్కుల లెక్కింపులో తప్పులు దొర్లడంతో దాదాపు 20 మంది విద్యార్థులు ప్రాణాలు తీసుకున్నారు. విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలనే డిమాండ్లు వచ్చినప్పటికీ ప్రభుత్వం స్పందించలేదు. 2022 అక్టోబర్‌లో నిర్వహించిన గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షలు రద్దు కాగా, 2023 మార్చిలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన అసిస్టెంట్ ఇంజినీర్, డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ ఉద్యోగ పరీక్షల పేపర్లు కూడా లీక్ కావడం యువతలో తీవ్ర నైరాశ్యాన్ని నింపింది. శాంతియుత నిరసనలకు కేంద్రమైన హైదరాబాద్‌లోని ధర్నాచౌక్‌పై గత ప్రభుత్వం వ్యవహరించిన తీరును ప్రజలు ఇప్పటికీ గుర్తుచేసుకుంటున్నారు. హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న ఇందిరా పార్కు వద్ద ధర్నాచౌక్‌ను మూసివేస్తూ నాటి పాలకులు నిర్ణయం తీసుకున్నారు. ప్రజలు తమ ఆవేదనను తెలుపుకునే వేదికను రద్దు చేయడంతో తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. ఆ తర్వాత ప్రజా సంఘాలు, రాజకీయ పక్షాలు హైకోర్టును ఆశ్రయించి మళ్లీ ధర్నాచౌక్ వద్ద ఆందోళనలు చేయడానికి అనుమతులు సాధించాయి. గతంలో ఏ వేదికనైతే మూసివేసేందుకు ప్రయత్నించారో, ఇప్పుడు అదే ధర్నాచౌక్‌ను బీఆర్ఎస్ తమ రాజకీయ నిరసనలకు వేదికగా ఎంచుకోవడం గమనార్హం. 2024 నవంబర్ మొదటి వారంలో ఉచిత బస్సు ప్రయాణ పథకం వల్ల ఉపాధి కోల్పోయామంటూ ఆటో డ్రైవర్లు నిర్వహించిన మహాధర్నాకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. ఇప్పుడు విద్యార్థుల సమస్యలపై అదే ప్రాంతంలో ఆందోళనలకు పిలుపునిచ్చారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద వైద్య ప్రవేశ పరీక్ష నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీపై విద్యార్థులు నిర్వహించిన ఆందోళనపై పోలీసులు లాఠీచార్జ్ చేశారు. ఈ ఘటన జూలై 2024లో పార్లమెంట్ సమావేశాల సమయంలో చోటుచేసుకుంది. ఢిల్లీ పోలీసుల చర్యను ఖండిస్తూ బీఆర్ఎస్ నాయకత్వం ప్రకటనలు జారీ చేసింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి తన పదవికి రాజీనామా చేయాలని జూన్ 8న డిమాండ్ చేసింది. పార్లమెంటు ప్రాంగణంలో బీఆర్ఎస్ ఎంపీలు ఉన్నప్పటికీ జంతర్ మంతర్ వద్దకు వెళ్లలేదనే విమర్శలు వచ్చాయి. ఆమ్ ఆద్మీ పార్టీ, సమాజ్‌వాదీ పార్టీ నాయకులు నేరుగా ఘటనా స్థలానికి వెళ్లి గాయపడిన విద్యార్థులను ఆస్పత్రుల్లో పరామర్శించారు. బీఆర్ఎస్ ఎంపీలు మాత్రం సామాజిక మాధ్యమాలకే పరిమితం కావడం ఆ పార్టీ ఆచరణాత్మక వైఖరిని ప్రశ్నించేలా చేసింది. సొంత రాష్ట్రంలో నిరసనలను అణచివేసి, కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీని విమర్శించడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శకులు పేర్కొంటున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన మలిదశ ఉద్యమంలో విద్యార్థుల పాత్ర అత్యంత కీలకమైనది. 2017 డిసెంబర్‌లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నిరుద్యోగి మురళి ఆత్మహత్య చేసుకోవడంతో క్యాంపస్‌లో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఉద్యోగ ప్రకటనలు తక్షణమే విడుదల చేయాలని విద్యార్థులు చేపట్టిన ర్యాలీలపై పోలీసులు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటిసారిగా విశ్వవిద్యాలయ ప్రాంగణంలో టియర్ గ్యాస్ ప్రయోగించారు. పోలీసులు హాస్టళ్లలోకి ప్రవేశించి నిరుద్యోగులను అదుపులోకి తీసుకుని రోడ్లపై ఈడ్చుకెళ్లిన దృశ్యాలు ఆనాడు మీడియాలో ప్రముఖంగా వచ్చాయి. ఉద్యోగాలు వస్తాయని, పోలీసు అణచివేత తగ్గుతుందని భావించిన తెలంగాణ సమాజానికి నాటి ప్రభుత్వ చర్యలు తీవ్ర నిరాశను మిగిల్చాయి. నాటి పోలీసు చర్యలకు జవాబుదారీగా ఉండాల్సిన పాలకులు ఇప్పుడు యువత సంక్షేమం గురించి మాట్లాడటం రాజకీయ వ్యూహంలో భాగమేనని విశ్లేషకులు భావిస్తున్నారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న రాజకీయ పరిణామాలు, పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రాజకీయ పక్షాల ఆలోచనల్లో మార్పు తెచ్చాయి. కొత్తగా ఓటు హక్కు పొందుతున్న జెన్‌జీ తరం, యువత మద్దతు లేకపోతే ఎన్నికల్లో విజయం సాధించడం సాధ్యం కాదని రాజకీయ విశ్లేషణలు స్పష్టం చేస్తున్నాయి. తెలంగాణ శాసనసభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన యూత్ డిక్లరేషన్‌కు పోటీగా బీఆర్ఎస్ సరూర్‌నగర్ స్టేడియంలో 'యువ సంగ్రామ సదస్సు'ను నిర్వహించింది. అలాగే సోషల్ మీడియా విభాగం ద్వారా "యువతే బలం.. యువతే భవిష్యత్తు.. యువత కోసం కేటీఆర్ తోడున్నాడు" అనే కొత్త నినాదాన్ని ముందుకు తెచ్చింది. ప్రతిపక్షంలోకి రాగానే యువత సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించడం, జులై 24న వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజును 'సంకల్ప దినం'గా ప్రకటించి ధర్నాచౌక్‌లో నిరసనలు చేపట్టడం అంతా పునరుజ్జీవనం కోసమేనని భావిస్తున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అధికారంలో ఉన్నప్పుడు తీసుకునే నిర్ణయాలు, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనుసరించే వైఖరులు ఒకేలా ఉండాలని ప్రజలు ఆశిస్తారు. తెలంగాణ రాష్ట్రంలో పదేళ్ల పాటు అధికారంలో ఉన్న సమయంలో ఎదురైన ప్రశ్నాపత్రాల లీకేజీలు, పరీక్షల రద్దు, ధర్నాచౌక్ ఎత్తివేత, లాఠీచార్జీల ఘటనలను ప్రజలు అంత సులభంగా మరిచిపోలేరు. నీట్ పరీక్షల అవకతవకలపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ప్రతిపక్షాలకు ఉన్నప్పటికీ, గతంలో తాము చేసిన తప్పులను సమీక్షించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. అధికారాన్ని తిరిగి దక్కించుకోవడమే ఏకైక లక్ష్యంగా ఎజెండాలను మార్చుకోవడం రాజకీయాల్లో సర్వసాధారణమైంది.

# టికెట్ ఇప్పించి తప్పు చేశా!

**మొదటిపేజీ తరువాయి**

ఇలాంటి పరిణామాలు రాబోయే కాలంలో ఎలాంటి పరిణామాలకు దారితీస్తాయోనని అందరూ చర్చించుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గతంగా నెలకొన్న ఈ వివాదం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ చర్చనీయాంశంగా మారింది. తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ టికెట్‌ను ఒక తప్పుడు వ్యక్తికి కేటాయించాల్సి వచ్చిందని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బహిరంగంగా పేర్కొన్నారు. తనపై నిరాధారమైన తప్పుడు ఆరోపణలు చేసిన వ్యక్తికి టికెట్ వచ్చేలా తాను కూడా పరోక్షంగా కృషి చేసినట్లు వివరించారు. పార్టీ టికెట్ ఇప్పించాలని కోరుతూ మందుల సామేల్ తన ఇంటికి వందసార్లు వచ్చారని ఆయన గుర్తు చేసుకున్నారు. తుంగతుర్తి నియోజకవర్గంతో తనకు ఎలాంటి సంబంధం లేకపోతే టికెట్ ఇప్పించాలని తన నివాసానికి వచ్చి ఎందుకు అభ్యర్థించారని సూటిగా ప్రశ్నించారు. అప్పట్లో ఆయన చేసిన విజ్ఞప్తులను నమ్మి తాను పెద్ద మనసుతో సాయం చేశానని ఆవేదన వ్యక్తం చేశారు. కష్టకాలంలో తనను ఆశ్రయించి సహాయం పొందిన వారు ఇప్పుడు ఇలా మాట్లాడటం సరైన పద్ధతి కాదని హితవు పలికారు. రాజకీయాలలో విలువలు కోల్పోతున్న తీరుపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజల ముందు నిజాలు నిలబెట్టాల్సిన బాధ్యత తనపై ఉందని భావించి ఈ విషయాలన్నీ బయటపెట్టాల్సి వచ్చిందని స్పష్టం చేశారు. తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం ఆశావహులు చాలా మంది తీవ్రంగా పోటీపడ్డారని రాజగోపాల్ రెడ్డి సుదీర్ఘంగా వివరించారు. కానీ, మందుల సామేల్‌ను



తనతో పాటు అసెంబ్లీకి తీసుకెళ్తానని గతంలో మాటిచ్చినట్లు ఆయన గుర్తు చేశారు. ఆ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలనే ఉద్దేశంతోనే బాన్సువాడలో ఏనుగు రవీందర్ రెడ్డికి, తుంగతుర్తిలో మందుల సామేల్‌కు టికెట్లు ఇప్పించానని స్పష్టం చేశారు. తాను పార్టీలోకి చేరేటప్పుడు అధిష్ఠానాన్ని కూడా ఇదే విషయం స్పష్టంగా అడిగానని గుర్తు చేశారు. ఎన్నికల ప్రచార సమయంలోనూ మందుల సామేల్ గెలుపు కోసం అన్ని రకాలుగా అహర్నిశలు సహకరించానని ఆవేదన వ్యక్తం చేశారు. తాను చేసిన సహాయాన్ని మరిచిపోయి తనపైనే విమర్శలు చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. నాయకులు కొంచెం కృతజ్ఞతా భావం కలిగి ఉండాలని హితవు పలికారు. పార్టీ కోసం పనిచేసిన వారిని గౌరవించడం నాయకత్వ లక్షణమని ఆయన అభిప్రాయపడ్డారు. తుంగతుర్తి ప్రజలకు, తనను ఎంతగానో నమ్మి ఓటు వేసిన పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బహిరంగంగా క్షమాపణలు చెప్పారు. ప్రస్తుత రాజకీయ పరిణామాలను తీవ్రంగా ఉద్దేశిస్తూ వినాశకాలే విపరీత బుద్ధి అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. మందుల సామేల్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఎవరూ ఎలాంటి మీడియా సమావేశాలు నిర్వహించవద్దని రాజగోపాల్ రెడ్డి హితవు పలికారు. పార్టీ శ్రేణులు ఎక్కడా ఎలాంటి నిరసన కార్యక్రమాలు చేపట్టవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కార్యకర్తలు అందరూ ఎంతో ఓపికతో సంయమనంతో వ్యవహరించాలని ఆయన సూచించారు. ఇలాంటి సమయాల్లో సంయమనం పాటించడం పార్టీకి ఎంతో అవసరమని తెలిపారు. కార్యకర్తల మనోభావాలు దెబ్బతిన్నప్పటికీ పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి ఉండాలని కోరారు. వివాదాలను మరింత పెద్దవి చేయకుండా సర్దుబాటు ధోరణి అవలంబించాలని ఆయన సూచించారు. తుంగతుర్తి ఎమ్మెల్యేను ఉద్దేశించి రాజగోపాల్ రెడ్డి చేసిన ఈ సంచలన వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీలోని అంతర్గత విభేదాలను మరోసారి బహిరంగంగా బయటపెట్టాయని రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు. పార్టీలో అంతా సవ్యంగా ఉందనుకుంటున్న తరుణంలో ఈ వివాదం చెలరేగడం పార్టీకి కొంత ఇబ్బందికరంగా మారింది. నాయకుల మధ్య సమన్వయం లోపించడం వల్ల ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయని కొందరు అభిప్రాయపడుతున్నారు. పార్టీ అధిష్ఠానం వెంటనే జోక్యం చేసుకుని ఈ వివాదానికి తెరదించాలని శ్రేణులు కోరుతున్నాయి. లేకపోతే రాబోయే ఎన్నికలపై ఈ పరిణామాలు తీవ్రమైన ప్రభావం చూపే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నారు. ప్రజాక్షేత్రంలో పార్టీ ప్రతిష్ట మసకబారకుండా అగ్రనేతలు తక్షణ చర్యలు తీసుకోవాలని అభిప్రాయపడుతున్నారు. నాయకుల మధ్య ఉన్న చిన్న చిన్న మనస్పర్థలను తొలగించడానికి పెద్దలు చొరవ తీసుకోవాలని సూచిస్తున్నారు. ఐక్యతతో ముందుకు వెళ్తేనే అనుకున్న లక్ష్యాలను సాధించగలమని అందరూ నమ్ముతున్నారు. పార్టీ అభివృద్ధి కోసం పాటుపడుతున్న నిజమైన కార్యకర్తలకు ఇలాంటి పరిణామాలు తీవ్ర నిరాశను మిగులుస్తున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. నాయకులు ఎవరి వ్యక్తిగత ప్రయోజనాల కంటే పార్టీ ప్రయోజనాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని, తప్పు చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించరని హెచ్చరిస్తున్నారు. క్రమశిక్షణే ఆభరణంగా భావించే కాంగ్రెస్ పార్టీలో ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా చూసే బాధ్యత అందరిపై ఉందని గుర్తు చేస్తున్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి నాయకుడిపై ఉందని స్పష్టం చేస్తున్నారు. అనవసరమైన వివాదాలకు స్వస్తి పలికి ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని కోరుతున్నారు. అందరూ కలిసికట్టుగా ముందుకు సాగితేనే పార్టీ భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నాయకులందరూ సంయమనం పాటించి పార్టీని అధికారంలో నిలపడానికి కృషి చేయాలని ఆకాంక్షిస్తున్నారు.

# 'నీట్'గా పేపర్ లీక్‌లు!

**మొదటిపేజీ తరువాయి**




దర్యాప్తు పూర్తిచేసి శిక్ష అమలు చేస్తారు. ఆయా దేశాల్లో నేర నిరూపణ రేటు 95 శాతానికి పైగా ఉండటం గమనార్హం. భారత్‌లో కూడా నేరం రుజువు చేయడం, శిక్ష అమలు చేయడం శరవేగంగా జరిగినప్పుడే నేరస్థులలో వణుకు పుడుతుంది. మన దేశంలో ఒక క్రిమినల్ కేస్ పూర్తి కావడానికి సగటున 5 నుంచి 10 ఏళ్ల సమయం పడుతోంది. ఎవిడెన్స్ యాక్ట్, పోలీస్ ఇన్వెస్టిగేషన్ వ్యవస్థల్లో ఆధునిక సాంకేతికతను జోడించి సమూల మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉంది. ఎంత త్వరగా శిక్షలు అమలు చేస్తామనే దాంట్లోనే అసలైన న్యాయం దాగి ఉందనే సత్యాన్ని గ్రహించాలి. పరీక్షల నిర్వహణలో పారదర్శకత లోపించడం వల్ల ఉత్పన్నమయ్యే సమస్యలకు రాజకీయ పరిష్కారాలు శాశ్వతం కావు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేయడం రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగపడవచ్చు. ఒక వ్యక్తి రాజీనామా చేయడం వల్ల ఏళ్ల తరబడి పట్టిపీడిస్తున్న పేపర్ లీకేజీ వ్యవస్థాగత లోపాలు మాయమైపోవు. దేశంలోని 2.5 కోట్ల మంది అభ్యర్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సమగ్రమైన విద్యా సంస్కరణలు అమలు చేయాలి. పరీక్షల నిర్వహణ బాధ్యతలను అత్యున్నత భద్రత కలిగిన డిజిటల్ వ్యవస్థలకు అప్పగించాలి. సైబర్ సెక్యూరిటీ ప్రోటోకాల్స్ బలోపేతం చేయడం ద్వారానే ప్రశ్నపత్రాల లీకేజీలను అడ్డుకోగలము. నాయకుల మార్పు కంటే వ్యవస్థల ఆధునీకరణే విద్యార్థులకు నిరుద్యోగులకు అసలైన నమ్మకాన్ని ఇస్తుంది. అధికారులు, ఏజెన్సీల జవాబుదారీతనాన్ని పెంచకుండా కేవలం కొత్త చట్టాలు తేవడం వల్ల ఆశించిన ఫలితాలు రావు. ఎన్టీఏ వంటి కేంద్ర పరీక్షల నిర్వహణ సంస్థలలో ఐఏఎస్ అధికారులు, సాంకేతిక నిపుణులతో ప్రత్యేక పరిశీలన బృందాలను నిరంతరం పర్యవేక్షణలో ఉంచాలి. ప్రైవేట్ ప్రింటింగ్ ప్రెస్ ప్రమేయం లేకుండా డిజిటల్ ఎన్‌క్రిప్షన్ పద్ధతుల్లో పరీక్ష కేంద్రాలకు నేరుగా ప్రశ్నపత్రాలు చేరేలా సాంకేతికతను వినియోగించాలి. ప్రతి పరీక్షా కేంద్రంలో సిసిటివి నిఘా, బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి చేయాలి. లీకేజీల వెనుక ఉన్న కోచింగ్ సెంటర్ల నెట్‌వర్క్‌లను పూర్తిగా రద్దు చేసి వారి ఆస్తులను జప్తు చేసే అధికారాన్ని దర్యాప్తు సంస్థలకు ఇవ్వాలి. కఠిన శిక్షలతో పాటు ఆధునిక భద్రతా ప్రమాణాలు పాటించినప్పుడే లీకేజీలకు శాశ్వత చెక్ పెట్టడం సాధ్యమవుతుంది.



# 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లు ఏర్పాటు చేయాలి

**విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్కకు ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ సమితి వినతి**

**పాల్వంచ:విశాలభారతి :** పాల్వంచ కేటీపీఎస్‌లో 800 మెగావాట్ల సామర్థ్యం గల రెండు ఆధునిక విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లను ఏర్పాటు చేయాలని అఖిల భారత ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర విద్యుత్ శాఖ, ఆర్థిక శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు వినతిపత్రం సమర్పించారు. మణుగూరులోని డీఏవీ పాఠశాల ప్రారంభోత్సవానికి వెళ్తున్న సందర్భంగా పాల్వంచ అంబేద్కర్ సెంటర్‌లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి మంత్రి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సమితి ప్రతినిధులు ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు.పాల్వంచ కేటీపీఎస్‌లో కొత్తగా 800 మెగావాట్ల సామర్థ్యం గల రెండు విద్యుత్ ఉత్పత్తి యూనిట్లను ఏర్పాటు చేస్తే విద్యుత్ ఉత్పత్తి పెరగడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని, ప్రాంతీయ అభివృద్ధికి కూడా దోహదపడుతుందని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాల్వ భాస్కర్ రావు, నాయకులు కాల్వ ప్రకాష్ రావు, కాల్వ దేవదాసు, కొత్తపల్లి సోమయ్య, ముండ్లపాటి రాజేంద్ర కుమార్, దండోరా శ్రీను, జమాల్ సైదులు, బరగడి దేవదానం, ఆనుమలగుర్తి అబ్బురామ్, శనగ వెంకటేశ్వర్లు, గుర్రం వెంకటరత్నం, వాసు మల్ల సుందర్ రావు, కాల్వ రామారావు, బిల్లా సుజిత్, బొమ్మిడి ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షంలో అలా.. పవర్‌లో ఇలా..!



**మొదటిపేజీ తరువాయి**

అశోక్‌నగర్, గాంధీనగర్, ఇందిరా పార్కు పరిసర ప్రాంతాలలో నిరసన ర్యాలీలకు అనుమతులు లభించకపోవడంతో ప్రతిపక్షాలు న్యాయస్థానాలను ఆశ్రయించాల్సి వస్తున్నది. గతేడాది ముఖ్యమంత్రి ప్రకటించిన జాబ్ క్యాలెండర్ అమలుపై స్పష్టత లేకపోవడం అభ్యర్థుల్లో ఆగ్రహాన్ని పెంచింది. ప్రభుత్వం జీవో నెం. 29 ద్వారా రిజర్వేషన్ వర్గాలకు తీవ్ర అన్యాయం చేస్తోందని అభ్యర్థులు మండిపడుతున్నారు. 2024 అక్టోబర్ 16న అశోక్‌నగర్‌లో వేలాది మంది యువకులు చేపట్టిన మెరుపు ర్యాలీపై పోలీసులు కఠినంగా వ్యవహరించారు. నిరసన తెలుపుతున్న యువతను అదుపులోకి తీసుకోలేక లాఠీచార్జ్ చేయడం తీవ్ర విమర్శలకు దారితీసింది. ఆంక్షలతో హక్కులను కాలరాస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2024 అక్టోబర్ 18న ఇందిరా పార్క్ వద్ద గ్రూప్1 మెయిన్స్ అభ్యర్థులు నిర్వహించిన ర్యాలీ ఉద్రిక్తంగా మారింది. పోలీసులు విచక్షణారహితంగా వ్యవహరించడంతో పలువురు అభ్యర్థులు తీవ్రంగా గాయపడ్డారు. హాస్టళ్లు, టీ స్టాళ్ల వద్ద ఉన్న సాధారణ యువకులను కూడా నిర్బంధించడం వివాదాస్పదమైంది. 2024 నవంబర్ మాసంలో సరూర్‌నగర్ ప్రాంతంలో డీఎస్సీ, గ్రూపు పరీక్షల అభ్యర్థులు అర్ధరాత్రి వేళ చేపట్టిన సచివాలయం ముట్టడి కార్యక్రమం ఉద్రిక్తతలకు దారితీసింది. నిరసనకారులను రోడ్లపై ఈడ్చుకెళ్లి వ్యాన్లలో ఎక్కించడం, గంటల తరబడి స్టేషన్లలో నిర్బంధించడం జరిగింది. విద్యార్థుల సంక్షేమం గురించి మాట్లాడే ప్రభుత్వం, తీరా ప్రాథమిక హక్కుల కోసం పోరాడుతుంటే భద్రతా బలగాల ద్వారా అణచివేసే ప్రయత్నం చేస్తోందని విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి. కాంగ్రెస్ పాలనలో సచివాలయం నిరసనలకు కేంద్రబిందువుగా మారింది. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలంటూ అనుబంధ విద్యార్థి సంఘాలు సచివాలయం ముట్టడికి దిగాయి. 2024 అక్టోబర్ 26న 'ఏక్ బెటాలియన్' స్థానంలో 'ఏక్ పోలీస్' విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ స్పెషల్ పోలీసు కుటుంబాలు, మహిళలు వీధుల్లోకి వచ్చారు. సుదీర్ఘకాలం కుటుంబాలకు దూరంగా ఉంచే విధానాన్ని నిరసిస్తూ వారు చేసిన ఆందోళన తీవ్ర రూపం దాల్చింది. ఈ సందర్భంలో భద్రతా దళాలు ప్రయోగించిన లాఠీచార్జి తీరు ప్రజాస్వామ్యవాదులను దిగ్భ్రాంతికి గురిచేసింది. రిక్రూట్‌మెంట్ బోర్డుపై ఒత్తిడి తెచ్చేందుకు డీజీపీ కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నాలు సైతం పోలీసుల అదుపుతోనే ముగిశాయి. ప్రజాస్వామిక సూత్రాల గురించి ప్రసంగాలు ఇచ్చే కాంగ్రెస్ నాయకులు, రాష్ట్రంలో ప్రతిపక్ష నేతల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారు. అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావును గంటల తరబడి పోలీసు స్టేషన్‌లో కూర్చోబెట్టడం ఆందోళన కలిగిస్తున్నదని బీఆర్ఎస్ నాయకులు ఆరోపిస్తున్నారు. గాంధీభవన్ ముట్టడికి పిలుపునిచ్చిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావును ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించడాన్ని కమలం పార్టీ తీవ్రంగా తప్పుపట్టింది. 2025 జనవరి 8న చిక్కడపల్లి సెంట్రల్ లైబ్రరీ నుండి అశోక్‌నగర్ వరకు నిరుద్యోగులు నిర్వహించిన ర్యాలీని అడ్డుకున్న తీరుపై విస్తృత నిరసనలు వ్యక్తమయ్యాయి. ప్రభుత్వాన్ని ప్రశ్నించే ప్రతీ గొంతును నొక్కేసే ప్రయత్నం జరుగుతోందని విపక్షాలు ధ్వజమెత్తుతున్నాయి. ఢిల్లీలో జరుగుతున్న ఘటనలను ఆధారంగా చేసుకుని కాంగ్రెస్ నాయకులు జాతీయ స్థాయిలో సానుభూతి పొందేందుకు ప్రయత్నిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఎండగడుతున్న పీసీసీ చీఫ్, రాష్ట్ర మంత్రులు, తెలంగాణలో స్వయంగా చేపడుతున్న చర్యలపై మౌనం వహిస్తున్నారు. తెలంగాణ పరిధిలో జరిగిన లాఠీచార్జీలను, గాయపడిన విద్యార్థుల పరిస్థితిని ప్రతిపక్షాలు ఎత్తిచూపుతున్నాయి. రాహుల్‌గాంధీ అరెస్టును కేవలం పొలిటికల్ మైలేజ్ కోసమే కాంగ్రెస్ వాడుకుంటోందని ప్రజల నుండి అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కేంద్రంలో ఒకలా, రాష్ట్రంలో మరోలా ప్రవర్తించడం వల్ల పార్టీ నైతికతపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజాస్వామ్య సూత్రాలు కేవలం ప్రచారానికి మాత్రమే పరిమితం కాకూడదని పలువురు స్పష్టం చేస్తున్నారు. గడిచిన రెండేళ్లలో కాంగ్రెస్ పాలనలో చోటుచేసుకున్న ప్రధాన సంఘటనలను పరిశీలిస్తే ప్రభుత్వ తీరు స్పష్టమవుతుంది. 2024 జులై 13న డీఎస్సీ వాయిదా, పోస్టుల సంఖ్య పెంపు కోసం అశోక్‌నగర్‌లో భారీ ర్యాలీలు జరిగాయి. ఆయా సందర్భాల్లో పదుల సంఖ్యలో విద్యార్థులను అదుపులోకి తీసుకున్నారు. 2025 జనవరి నాటికి రెండు లక్షల ఉద్యోగాల భర్తీ హామీని నెరవేర్చాలని కోరుతూ చేపట్టిన నిరసనలు సైతం పోలీసుల బలప్రయోగంతోనే ముగిశాయి. జాబ్ క్యాలెండర్ లోపాలు, జీవో 29 వివాదాలు ఇప్పటికీ ముదిరిపోతూనే ఉన్నాయి. నిరుద్యోగుల ఆక్రందనలను వినకుండా కేవలం లాఠీలతో పరిష్కరించాలని చూడడం ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగిస్తోంది. ఇప్పటికైనా ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోవాలని విశ్లేషకులు భావిస్తున్నారు.

# సింగరేణి ప్రయోజనాలే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం

- కొత్త బొగ్గు బ్లాకుల సాధనకు సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగాలి
- భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్, మణుగూరు ప్రకాశ్ ఖని ఓపెన్‌కాస్ట్ గనిని సందర్శన
- భద్రాద్రి పవర్ ప్లాంట్ టౌన్‌షిప్‌లో డి.ఏ.వి. పాఠశాల ప్రారంభం
- రాష్ట్ర విద్యుత్ రంగానికి సింగరేణి వెన్నెముక
- సంస్థ అభివృద్ధికి ప్రభుత్వం సంపూర్ణ సహకారం
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, విశాల భారతి :**



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మణుగూరులోని భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను సందర్శించి విద్యుత్ ఉత్పత్తి కార్యకలాపాలను పరిశీలించిన అనంతరం, మణుగూరు ప్రకాశ్ ఖని (పీకే ఓసీ) ఓపెన్‌కాస్ట్ బొగ్గు గనిని క్షేత్రస్థాయిలో సందర్శించి గని పనితీరు, బొగ్గు ఉత్పత్తి, నాణ్యత, సంస్థ భవిష్యత్ విస్తరణ ప్రణాళికలపై అధికారులతో సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ పర్యటనలో ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, జిల్లా కలెక్టర్ అంకిత్, ఇల్లందు శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, ఎస్‌సీసీఎల్ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్, ఐఏఎస్, టీఎస్‌జెన్‌కో ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ హరీష్, ఐఏఎస్, ఎస్‌సీసీఎల్ డైరెక్టర్ (పర్సనల్, అడ్మినిస్ట్రేషన్ & వెల్ఫేర్) గౌతమ్ పొట్రూ తదితరులు పాల్గొన్నారు. ముందుగా భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లోని వివిధ విభాగాలను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి విద్యుత్ ఉత్పత్తి ప్రక్రియ, బొగ్గు వినియోగం, యంత్రాల నిర్వహణ, భద్రతా ప్రమాణాలు, నిర్వహణ వ్యవస్థలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సెంట్రల్ కంట్రోల్ యూనిట్‌ను సందర్శించి విద్యుత్ ఉత్పత్తి, నియంత్రణ వ్యవస్థల పనితీరును పరిశీలించారు. ప్లాంట్ సామర్థ్యాన్ని మరింత మెరుగుపరిచేందుకు చేపడుతున్న చర్యలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, నిర్వహణలో అనుసరిస్తున్న విధానాలపై అధికారులతో చర్చించారు. అనంతరం భద్రాద్రి పవర్ ప్లాంట్ టౌన్‌షిప్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన డి.ఏ.వి. పాఠశాలను ఉప ముఖ్యమంత్రి ప్రారంభించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన తరగతి గదులు, ప్రయోగశాలలు, గ్రంథాలయం, ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించి ఉద్యోగుల పిల్లలకు నాణ్యమైన విద్య అందించే దిశగా చేపట్టిన చర్యలను అభినందించారు. తదనంతరం మణుగూరు ప్రకాశ్ ఖని (పీకే ఓసీ) ఓపెన్‌కాస్ట్ బొగ్గు గనిని సందర్శించిన ఉప ముఖ్యమంత్రి గనిలో జరుగుతున్న తవ్వకాల ప్రక్రియ, బొగ్గు ఉత్పత్తి, నాణ్యత, యంత్రాల పనితీరు, భద్రతా ప్రమాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. 1976లో ప్రారంభమైన ఈ గని చరిత్ర, ఇప్పటివరకు జరిగిన బొగ్గు ఉత్పత్తి, ప్రస్తుతం అందుబాటులో ఉన్న బొగ్గు నిల్వలు, గని జీవితకాలం తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గనిలోకి వెళ్లిన ఉప ముఖ్యమంత్రి బొగ్గును స్వయంగా చేతిలోకి తీసుకుని దాని నాణ్యతను పరిశీలించారు. రాష్ట్ర విద్యుత్ రంగానికి సింగరేణి వెన్నెముకలాంటి సంస్థ అని పేర్కొంటూ, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని బొగ్గు నిల్వల పెంపు, ఉత్పత్తి విస్తరణ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. రాబోయే రోజుల్లో కొత్త బొగ్గు గనుల కేటాయింపునకు సంబంధించి నిర్వహించే వేలం ప్రక్రియలో సింగరేణి సంస్థ చురుగ్గా పాల్గొని కొత్త బొగ్గు బ్లాకులను సొంతం చేసుకునేందుకు సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగాలని అధికారులను ఆదేశించారు. పోటీ ప్రపంచంలో సింగరేణి తన ప్రత్యేకతను నిలబెట్టుకుంటూ దేశంలోనే అగ్రగామి బొగ్గు సంస్థగా మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, తాడిచెర్ల బొగ్గు బ్లాక్ సింగరేణికి కేటాయించడంతో సంస్థ వ్యాప్తంగా అధికారులు, ఉద్యోగులు, కార్మికుల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయని ఉప ముఖ్యమంత్రికి వివరించారు. అదేవిధంగా, సంస్థ భవిష్యత్ ఉత్పత్తి అవసరాలు, దీర్ఘకాలిక అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని పీకే ఓసీ డిప్ సైడ్ బ్లాక్‌ను కూడా సింగరేణికే కేటాయించేలా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, సింగరేణి ప్రయోజనాలే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని స్పష్టం చేశారు. రాష్ట్ర విద్యుత్ రంగ అవసరాలను తీర్చడంలో, పారిశ్రామికాభివృద్ధికి ఊతమివ్వడంలో, వేలాది మంది కార్మికుల జీవనోపాధికి భరోసా కల్పించడంలో సింగరేణి కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. సంస్థ అభివృద్ధి, విస్తరణ, కొత్త బొగ్గు బ్లాకుల సాధన, ఉద్యోగుల సంక్షేమం, ఉత్పత్తి సామర్థ్యాల పెంపు వంటి అన్ని అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు. సింగరేణి భవిష్యత్ ప్రయోజనాలను పరిరక్షించేందుకు అవసరమైన అన్ని చర్యలను ప్రభుత్వం చేపడుతుందని అధికారులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగరేణి, టీఎస్‌జెన్‌కో ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కర్నాటకపై కన్నేసిన మల్లారెడ్డి కుటుంబం!

**మొదటిపేజీ తరువాయి**



మల్లారెడ్డి కోడలు ప్రీతి రెడ్డి రాబోయే రెండు వేల ఇరవై తొమ్మిది లోక్‌సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తరపున బరిలోకి దిగేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. కుటుంబం మొత్తం కలిసి ఒక స్పష్టమైన ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు సమాచారం అందుతోంది. తెలంగాణ రాజకీయాల్లో ఈ పరిణామాలు ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్నాయి. పార్టీ మారుతున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. సాధారణంగా మేడ్చల్ అలాగే మల్కాజిగిరి ప్రాంతాల్లో బలమైన పట్టున్న మల్లారెడ్డి కుటుంబం తెలంగాణ నుంచే తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటుందని అంతా భావించారు. మల్కాజిగిరి ఎంపీ పరిధిలోని అన్ని నియోజకవర్గాలను తమకు అప్పగించాలని, తామే గెలిపించుకుంటామనే ప్రతిపాదన పెట్టినట్లు వార్తలు వచ్చాయి. కానీ, ఇక్కడే సరికొత్త ట్విస్ట్ నెలకొంది. తమ కుటుంబ మూలాలు ఉన్న కర్ణాటక రాష్ట్రం నుంచి ప్రీతి రెడ్డి ఎంపీగా పోటీ చేసే దిశగా ఆలోచన చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. రాబోయే రోజుల్లో జరిగే నియోజకవర్గాల పునర్విభజన, అలాగే మహిళా రిజర్వేషన్లు పూర్తిస్థాయిలో అమల్లోకి వస్తే, తెలంగాణ కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో ఉన్న ఒక కీలక లోక్‌సభ స్థానం నుంచి ఆమెను బిజెపి అభ్యర్థిగా నిలబెట్టే అవకాశాలున్నాయని ప్రచారం జరుగుతోంది. ఈ వ్యూహం వెనుక పెద్ద రాజకీయ తంత్రాంగం నడుస్తున్నట్లు తెలుస్తోంది. రెండు వేల ఇరవై మూడులో జరిగిన శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారాన్ని కోల్పోయిన తర్వాత మల్లారెడ్డి వ్యూహాత్మక అడుగులు వేయడం ప్రారంభించారు. తొలుత ఆయన బెంగళూరు పర్యటనకు వెళ్ళి, కర్ణాటక కాంగ్రెస్ నాయకుడు డి.కె. శివకుమార్‌ను కలవడం తీవ్ర కలకలం రేపింది. ఆ తర్వాత పరిణామాల్లో మల్లారెడ్డి కుటుంబం ఏకంగా దేశ రాజధాని ఢిల్లీ వేదికగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలవడం, మరొకవైపు ప్రీతి రెడ్డి తెలంగాణ బిజెపి అగ్రనేతలతో వరుసగా సమావేశాలు నిర్వహించడం ఈ ప్రచారానికి బలాన్ని చేకూర్చింది. ఢిల్లీ పెద్దలతో జరిగిన ఈ రహస్య భేటీలు రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టించాయి. పార్టీ మార్పుపై త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని జోరుగా చర్చ జరుగుతోంది. మరొకవైపు గులాబీ పార్టీతో ఆయన బంధం దాదాపు తెగిపోయినట్లేనని శ్రేణులు భావిస్తున్నాయి. మేడ్చల్ లో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించినప్పటికీ, వేదికపై ఉన్న మల్లారెడ్డి మౌనం వహించడం సొంత పార్టీ నాయకులకు, శ్రేణులకు తీవ్ర అసంతృప్తిని కలిగించింది. గత కొంతకాలంగా బీఆర్ఎస్ పార్టీ అధికారిక కార్యక్రమాలకు, సమావేశాలకు ఆయన పూర్తిగా దూరంగా ఉంటుండటం ఈ ఊహాగానాలకు మరింత ఊతాన్నిస్తోంది. పార్టీ వేదికలపై కనిపించకపోవడం ద్వారా ఆయన తన మనసులో మాటను స్పష్టంగా చెప్పకనే చెబుతున్నారు. గులాబీ శ్రేణులు ఈ పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నాయి. గతంలోనే మల్కాజిగిరి లోక్‌సభ స్థానం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేయాలని ప్రీతి రెడ్డి భావించారు. అయితే, ఆ సమయంలో పార్టీ అధిష్టానం నుంచి సరైన ప్రోత్సాహం, సానుకూల సంకేతాలు రాకపోవడంతో ఆమె వెనక్కి తగ్గాల్సి వచ్చింది. ప్రస్తుతం మల్లారెడ్డి మేడ్చల్ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తుండగా, ఆయన అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డి మల్కాజిగిరి శాసనసభ్యుడిగా కొనసాగుతున్నారు. కుటుంబ సభ్యులందరూ కలిసి భవిష్యత్తు కార్యాచరణను రచిస్తున్నారు. ఏ క్షణంలోనైనా కీలక నిర్ణయాలు వెలువడే అవకాశం ఉంది. రాజకీయ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అడుగులు వేస్తున్నారు. అన్నీ అనుకున్నట్టు జరిగితే, ప్రీతి రెడ్డి సరిహద్దులు దాటి కర్ణాటక నుంచి బిజెపి ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దిగుతారు. అదే సమయంలో మల్కాజిగిరి ప్రాంతంలో తమ పట్టును నిలుపుకోవడానికి మల్లారెడ్డి, ఆయన అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డి చెరొక దారి ఎంచుకోనున్నారు. ఒకరు మేడ్చల్ లేదా మల్కాజిగిరి నుంచి ఎమ్మెల్యేగా, మరొకరు మల్కాజిగిరి లోక్‌సభ స్థానం నుంచి ఎంపీగా పోటీ చేసే అవకాశం ఉంది. ఈ పరిణామాలు తెలంగాణ రాజకీయాల్లో, ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ సరిహద్దు నియోజకవర్గాల్లో ఎలాంటి సంచలనాలకు దారితీస్తాయో వేచి చూడాల్సిందే. భవిష్యత్తులో ఈ కుటుంబం తీసుకోబోయే నిర్ణయాలు రాష్ట్ర రాజకీయాలను మరింత రంజింపజేయడం ఖాయంగా కనిపిస్తోంది.



## శాఖల మధ్య సమన్వయంతో ప్రాజెక్టులను పూర్తి చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశం

**విశాలభారతి, ప్రతినిధి కామారెడ్డి ;** కామారెడ్డి జిల్లాలో కాళేశ్వరం ప్రాజెక్టు, మంజీరా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ పరిధిలో చేపడుతున్న భూసేకరణ పనులను ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ప్రాజెక్టుల అమలు పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

**నిర్దేశిత గడువులో భూసేకరణ పూర్తి చేయాలి**

రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత గల సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. భూసేకరణకు సంబంధించిన ప్రతి దశను నిర్దేశిత గడువులో పూర్తి చేసి, పెండింగ్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. భూ యజమానుల సమస్యలను చట్టబద్ధంగా, పారదర్శకంగా పరిష్కరించాలని, పరిహారం చెల్లింపులను నిబంధనల మేరకు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.

**శాఖల మధ్య సమన్వయం అవసరం**

రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రాజెక్టు పనులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రాజెక్టుల అమలులో ఎదురవుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు పనులను వేగవంతం చేసి, రైతులకు సాగునీటి ప్రయోజనాలు త్వరగా అందేలా కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వి.విక్టర్, చీఫ్ ఇంజనీర్, సూపరింటెండింగ్ ఇంజనీర్ నీటిపారుదల శాఖ, కామారెడ్డి ఆర్డీవో, భూసేకరణ సూపరింటెండెంట్ తోపాటు అధికారులు సంబంధిత శాఖల పాల్గొన్నారు.

## సిద్ధులూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీ

**విశాలభారతి, వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే. సుధాకర్ లాల్ శుక్రవారం సిద్ధులూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి, ప్రతి ఉద్యోగి సమయపాలన పాటించాలని మెడికల్ ఆఫీసర్ సుధాకర్ రెడ్డికి సూచించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో పాటు క్షేత్రస్థాయి ఆరోగ్య సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు. తదుపరి మందుల నిల్వ గది, ప్రయోగశాల (ల్యాబ్)ను పరిశీలించి, ఔషధాల లభ్యత, నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు. ప్రస్తుతం వర్షాకాలం కొనసాగుతున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు, అంటువ్యాధులు వ్యాప్తి చెందే అవకాశాలు ఉన్నందున వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జ్వరాలు, డెంగీ, మలేరియా వంటి వ్యాధుల నివారణ చర్యలను మరింత సమర్థంగా అమలు చేయాలని ఆదేశించారు. ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చిన రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు.

# రేషన్ మాఫియా మళ్లీ యాక్టివ్!

- గణపురంలో 170 క్వింటాళ్ల సన్నబియ్యం స్వాధీనం
- వాహన డ్రైవర్, నిల్వదారుడిని అదుపులోకి తీసుకున్న విజిలెన్స్
- కాళేశ్వరం వంతెన ద్వారా మహారాష్ట్రలోని సిరొంచకు రవాణా
- కిలో రూ.10 కొని, రూ.35 విక్రయిస్తున్న దళారులు
- తనిఖీ అధికారుల మద్దతుపై స్థానికుల అనుమానాలు
- పాత నెట్‌వర్క్‌ను రద్దు చేసి కఠిన చట్టాలు తెచ్చే యోచన

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



ప్రభుత్వం పేద ప్రజలకు పంపిణీ చేసే సన్నబియ్యం పథకంపై అక్రమ వ్యాపారుల కన్ను పడింది. ఉమ్మడి వరంగల్ పరిధిలోని పలు ప్రాంతాలలో పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ బియ్యం రవాణా ముఠాలు మళ్లీ చురుగ్గా మారుతున్నాయి. ఉచితంగా అందే నాణ్యమైన బియ్యాన్ని తక్కువ ధరకు సేకరించి, అధిక ధరకు సరిహద్దు రాష్ట్రాలకు విక్రయిస్తున్నారు. భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలో పౌరసరఫరాల శాఖ అధికారులు చేపట్టిన విజిలెన్స్ తనిఖీల్లో ఏకంగా 170 క్వింటాళ్ల నిల్వలు లభించడం ఈ వ్యవహారాన్ని బట్టబయలు చేసింది. పేదల ఆకలి తీర్చాల్సిన బియ్యం దళారుల జేబులు నింపుతోందని స్పష్టమవుతోంది. ఈ రవాణా వెనుక పెద్ద స్థాయి నెట్‌వర్క్ పనిచేస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. అధికారులు ప్రత్యేక బృందాలతో నిఘా ఏర్పాటు చేసినప్పటికీ, అక్రమార్కులు కొత్త దారులు వెతుక్కుంటూ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. స్థానిక లబ్ధిదారులను లోబరుచుకుని భారీ మొత్తంలో బియ్యం సేకరిస్తున్నారు. టాస్క్‌ఫోర్స్ నిఘా బృందం సోమవారం ప్రత్యేక ఆధారాలతో గణపురంలో దాడి జరిపింది. రోడ్డుపై వెళ్తున్న టాటా ఏస్ వాహనాన్ని వెంబడించిన అధికారులు, ఒక ఇంటి వద్ద బియ్యం బస్తాలు దించుతుండగా పట్టుకున్నారు. అక్కడ లభించిన 20 క్వింటాళ్లతో పాటు, సదరు ఇంటి గదిలో భద్రపరిచిన మరో 150 క్వింటాళ్ల సన్నబియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. సంఘటన స్థలంలో ఉన్న మోటెం సారంగపాణి, డ్రైవర్ తూర్పాటి కిషన్‌లను అదుపులోకి తీసుకున్నారు. స్థానిక వ్యాపారి భానుచందర్ ఆదేశాల మేరకే ఈ నిల్వలు ఏర్పాటు చేసినట్లు ప్రాథమిక విచారణలో తెలిసింది. ఈ మొత్తం సరుకు విలువ సుమారు రూ.5.10 లక్షలుగా విజిలెన్స్ అంచనా వేసింది. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని భద్రత నిమిత్తం సమీపంలోని ప్రభుత్వ రైస్ మిల్లుకు తరలించారు. పట్టుబడిన వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేశారు. అక్రమంగా సేకరించిన సన్నబియ్యాన్ని కాళేశ్వరం వంతెన మార్గం ద్వారా మహారాష్ట్రలోని సిరొంచకు తరలించేందుకు ప్రణాళిక రచించారు. సరిహద్దు దాటవేసే ప్రతి క్వింటాల్‌పై దళారులకు భారీగా ఆదాయం లభిస్తోంది. స్థానికంగా లబ్ధిదారుల నుండి కిలో రూ.10 నుండి రూ.12 వరకు కొనుగోలు చేస్తున్నారు. దానిని సిరొంచలోని మిల్లుల యజమానులకు కిలో రూ.32 నుండి రూ.35 వరకు విక్రయిస్తున్నారు. ప్రతి లోడుపై వ్యాపారులకు రూ.1.50 లక్షల వరకు నికర లాభం దక్కుతోంది. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా రోజుకు సుమారు 50 టన్నుల బియ్యం సరిహద్దు దాటుతున్నట్లు గణాంకాలు తెలుపుతున్నాయి. ఈ వ్యాపారం కోసం ప్రతి నెలా దాదాపు రూ.60 లక్షల చొప్పున అక్రమ లావాదేవీలు జరుగుతున్నట్లు సమాచారం. ఈ మార్గంలో విజిలెన్స్ తనిఖీలు ముమ్మరం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇటీవలి కాలంలో హనుమకొండ జిల్లా కమలాపురం, హసన్‌పర్తి మండలాల్లో కూడా భారీగా రేషన్ బియ్యం అక్రమ నిల్వలు పట్టుబడ్డాయి. గడిచిన మూడు నెలల కాలంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 450 క్వింటాళ్ల బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ వ్యవహారంలో ఇప్పటివరకు 18 మందిపై కేసులు నమోదు కాగా, 6 వాహనాలను జప్తు చేశారు. అధికారులు సకాలంలో స్పందిస్తున్నప్పటికీ, దళారులు కొత్త వ్యూహాలతో బియ్యాన్ని సరిహద్దులు దాటిస్తున్నారు. రేషన్ దుకాణాల వద్దే లబ్ధిదారులకు నగదు ఇస్తూ బియ్యం తీసుకుంటున్న సంఘటనలు పెరుగుతున్నాయి. నిరుపేదలకు పంపిణీ చేయాల్సిన నాణ్యమైన ఆహార ధాన్యాలు పక్కదారి పడుతుండటం పట్ల ప్రజా సంఘాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. సరఫరా వ్యవస్థలో పారదర్శకత లోపించడం వల్లే ఈ అక్రమాలు జరుగుతున్నాయని వారు ఆరోపిస్తున్నారు. ఈ దందా వెనుక సిరొంచలోని రైస్ మిల్లుల మాఫియాతో పాటు స్థానిక వ్యాపారుల హస్తం ఉందని ఆధారాలు లభించాయి. క్షేత్రస్థాయిలో ఉన్న కొంతమంది దిగువ స్థాయి అధికారుల మద్దతు లేనిదే ఈ స్థాయి అక్రమ రవాణా సాధ్యం కాదనే విమర్శలు వస్తున్నాయి. రవాణా చెక్‌పోస్టుల వద్ద సరైన తనిఖీలు లేకపోవడం దళారులకు కలిసి వస్తోంది. రోజువారీగా సాగే ఈ అక్రమ రవాణాను అరికట్టడంలో రవాణా, పౌరసరఫరాల శాఖలు విఫలమవుతున్నాయని ప్రజలు భావిస్తున్నారు. చెక్‌పోస్టుల వద్ద కెమెరాలు ఏర్పాటు చేసినా, వాటి నిర్వహణ సరిగా లేకపోవడం అక్రమార్కులకు వరంగా మారింది. అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వ ఆశయం దెబ్బతింటోందని, రూ.కోట్ల నిధులు వృథా అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాధ్యులైన అధికారులపై కూడా శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. సన్నబియ్యం దుర్వినియోగాన్ని అరికట్టేందుకు పౌరసరఫరాల శాఖ కఠిన నిబంధనలు అమలు చేయాల్సిన అవసరం ఉంది. రేషన్ కార్డుదారుల ఈకేవైసీ తనిఖీలను సమర్థవంతంగా నిర్వహించాలని నిపుణులు సూచిస్తున్నారు. అక్రమ రవాణాకు పాల్పడే వారిపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని బాధితులు కోరుతున్నారు. సరిహద్దు వంతెనల వద్ద 24 గంటల పాటు పనిచేసే ప్రత్యేక పోలీస్ పికెట్లను ఏర్పాటు చేయాలి. ప్రైవేట్ వాహనాల్లో బియ్యం మూటలు తీసుకెళ్లే వారిపై ప్రత్యేక దృష్టి సారించాలి. ప్రతి నెలా కోటాను నిశితంగా పరిశీలిస్తే అక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చు. ప్రజల పన్నుల డబ్బుతో ఇచ్చే ఉచిత బియ్యం అర్హులకు మాత్రమే చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. అక్రమార్కుల నెట్‌వర్క్‌ను పూర్తిగా ధ్వంసం చేస్తేనే ఈ ముఠాల ఆగడాలకు ముగింపు పడుతుంది. ప్రభుత్వ పథకాల ఫలాలు నిజమైన పేదలకు చెందాలంటే వ్యవస్థలో సమూల మార్పులు రావాలి. గ్రామ స్థాయిలో స్థానిక ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు బియ్యం అక్రమ రవాణాపై నిఘా ఉంచాలి.

## హోంగార్డు కుటుంబానికి

**విశాలభారతి, కామారెడ్డి:** విధి నిర్వహణలో మరణించిన హోంగార్డు కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియాను ప్రకటించింది. కామారెడ్డి జిల్లాకు చెందిన హోంగార్డ్ శ్రీనివాస్ గతేడాది మరణించారు.ఆయన కుటుంబానికి ప్రభుత్వం మంజూరు చేసిన రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియాను శ్రీనివాస్ భార్య రేఖ బ్యాంకు ఖాతాలో జమచేశారు. ఈ మేరకు రేఖ శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ రాజేష్ చంద్ర ను కలిశారు. ఎక్స్‌గ్రేషియా సాయం అందేలా చర్యలు తీసుకున్న తెలంగాణ ప్రభుత్వానికి, పోలీసు శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ విధి నిర్వహణలో సేవలందించిన హోంగార్డుల కుటుంబాల సంక్షేమంపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. మరణించిన హోంగార్డుల కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, పోలీసు శాఖ తరపున అవసరమైన సహాయ సహకారాలు నిరంతరం అందిస్తామని భరోసా ఇచ్చారు.

# రూ.5 లక్షల సీసీ రోడ్డు... అవినీతి ఆనవాళ్లా..?

- కొద్దికాలానికే కంకరలు బయటపడిన రోడ్డు
- నాణ్యతా ప్రమాణాలు గాలికొదిలారా..?
- ప్రజాధనం దుర్వినియోగంపై గ్రామస్థుల ఆగ్రహం
- రోడ్డు అంచులకు మట్టి లేక ప్రమాదాల బాట
- ద్విచక్ర వాహనదారులకు నిత్యం అవస్థలు
- బిల్లులు చెల్లింపులో అక్రమాలున్నాయా..?
- విజిలెన్స్ విచారణతో నిజాలు వెలుగులోకి తేవాలని డిమాండ్
- 'ప్రజల డబ్బుతో నాసిరకం పనులు చేశార'ని మాలోత్ వెంకన్న ఆరోపణ
- బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థుల డిమాండ్





**మహబూబాబాద్ జిల్లా విశాల భారతి:**

మహబూబాబాద్ మండలం తూర్పు తండా గ్రామ పంచాయతీ పరిధిలోని చౌల్ల తండాకు మాదాపురం నుంచి వెళ్లే సీసీ రహదారి నిర్మాణంపై గ్రామస్థులు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. సుమారు రూ.5 లక్షల ప్రజాధనంతో నిర్మించిన రహదారి కొద్దికాలానికే పగుళ్లు, కంకరలు బయటపడటంతో నిర్మాణ నాణ్యతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామస్థుడు మాలోత్ వెంకన్న మాట్లాడుతూ, రహదారి నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను పాటించలేదని ఆరోపించారు. రోడ్డు అంచుల వద్ద వేయాల్సిన మట్టిని వేయకుండానే పనులు పూర్తయ్యాయని చూపించి బిల్లులు తీసుకున్నారనే అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ, "ప్రజల పన్నుల డబ్బుతో చేపట్టిన అభివృద్ధి పనులు కొద్దికాలానికే దెబ్బతినడం అత్యంత బాధాకరం. నాణ్యతతో పని జరిగి ఉంటే రోడ్డు ఈ స్థితికి చేరేది కాదు. దీనిపై స్వతంత్రంగా విచారణ జరిపి నిజాలు ప్రజలకు తెలియజేయాలి" అని డిమాండ్ చేశారు. ప్రస్తుతం రోడ్డుపై కంకరలు బయటపడటంతో ద్విచక్ర వాహనదారులు తరచూ పంచర్లు, ప్రమాదాల బారిన పడుతున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు అంచుల వద్ద మట్టి లేకపోవడంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలకు సైడ్ ఇవ్వడం కూడా ప్రమాదకరంగా మారిందని చెబుతున్నారు. గ్రామస్థుల ఆరోపణల నేపథ్యంలో విజిలెన్స్, పంచాయతీ రాజ్, ఇంజినీరింగ్ శాఖ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి, నిర్మాణ నాణ్యత, నిధుల వినియోగం, బిల్లుల చెల్లింపులపై సమగ్ర విచారణ జరిపి నివేదికను బహిర్గతం చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజాధనంతో చేపట్టిన పనుల్లో లోపాలు జరిగి ఉంటే బాధ్యులెవ్వరైనా వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే పనులకు అడ్డుకట్ట వేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**ఆర్మూర్, విశాల భారతి:** నందిపేట్ మండల కేంద్రంలో ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆదేశాల మేరకు నందిపేట్ మండల భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు మచ్చర్ల సాగర్ ఆధ్వర్యంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదినాన్ని పార్టీ ఆఫీస్ వద్ద కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం వేద శ్రీ ఆసుపత్రిలో రోగులకు అరటి పండ్లను పంపిణీ చేశారు. కేదారేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజా సేవలో రాణిస్తూ, భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెల్మల్ రాజన్న, బొడ్డు రాజశేఖర్, రామారావు, సంద బాబురావు, ఎర్రటి మోహన్, షేక్ గౌస్, పాషా, దుబాయ్ శీను, కలి గోట సంతోష్, ఉప్పరి భూమేష్, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారత్ బంద్‌కు మద్దతుగా సింగరాజుపల్లిలో పాఠశాలల బహిష్కరణ



**దేవరుప్పుల మండలం (విశాల భారతి):** జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై జరిగిన దాడిని నిరసిస్తూ భారత్ బంద్‌లో భాగంగా దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి జెడ్పీ హెచ్ఎస్ హైస్కూల్‌తో పాటు ప్రాథమిక పాఠశాలలను బహిష్కరించారు. నీట్ పరీక్ష పేపర్ లీక్ ఘటనను ఖండిస్తూ నిర్వహించిన "చలో పార్లమెంట్" నిరసన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులపై పోలీసులు, ఆర్ఎస్ఎస్‌కు చెందిన ప్రైవేట్ గుండాలు విచక్షణారహితంగా దాడి చేశారని నిరసనకారులు ఆరోపించారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై దాడులను తీవ్రంగా ఖండిస్తూ, నీట్ పేపర్ లీక్‌కు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రజాకవి, గాయకుడు, మహాజనగలం వ్యవస్థాపక అధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ, విద్యార్థుల హక్కులను విస్మరించిన ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సింగరాజుపల్లి 3వ వార్డు సభ్యుడు తాళ్లపల్లి వేణు, దళిత సేవా సంఘం నాయకుడు రాపాక సురేందర్, యువ నాయకులు రాపాక సంతోష్, పాలడుగు ప్రశాంత్, రాపాక లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు




**వాజేడు జులై 24 విశాల భారతి :** వాజేడు టిఆర్ఎస్ మండల కమిటీ ఈరోజు కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలను వాజేడు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. యువతరం నాయకుడు కేటీఆర్ కలకాలం ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఎన్నో ఘనంగా నిర్వహించుకోవాలని మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని మండల అధ్యక్షులు పెనుమల్ల కృష్ణారెడ్డి అన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన నూగురు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బోధబోయిన బుచ్చయ్య ఆధ్వర్యంలో పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు, ధర్మవరం అయ్యవారిపేట మానసిక వికలాంగులకు నిత్య అవసర సరుకులు మరియు పండ్లు పంపిణీ చేశారు..ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు మడిగ తిరుపతి యాదవ్ ,మాజీ ఎంపిటిసి గొంది రమణ రావు ,పార్టీ సీనియర్ నాయకులు చెన్నం సాంబశివరావు ,సిర్మర్తి శ్రీనివాస్ జాపాకుల తాతారావు ,తంగేళ్లపల్లి రామకృష్ణ మాజీ ఉపసర్పంచ్ కల్లూరు సతీష్ ,యూత్ నాయకులు గౌరబోయిన శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 29వ తేదీన యోగ మందిరంలో గురు పౌర్ణమి

**చిట్యాల విశాల భారతి:** గురుపౌర్ణమిని పురస్కరించుకొని ఈనెల 29వ తేదీన చిట్యాలలోని ధ్యాన మందిరంలో గురు పౌర్ణమి వేడుకలను గురుపూజోత్సవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నామని యోగ సాధకులు కాచం కృష్ణయ్య,బూరుగు కృష్ణయ్య,కంచర్ల ఈశ్వరయ్య తెలిపారు. చిట్యాలలోని యోగ మందిరంలో యోగ సాధన అనంతరం గురు పౌర్ణమి వేడుకలపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గురుపౌర్ణమి వేడుకలను యోగసాధకులు ఆధ్వర్యంలో నిర్వహించనున్నామని కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంకల్ప క్రియ యోగ గురువు శ్రీ రఘు గురూజీ హాజరుకానున్నారని తెలిపారు. సాధకులనుదేశించి గురూజీ సందేశం ఇవ్వనున్నారని, ఈ కార్యక్రమానికి సాధకులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సాధకులు కాచం రమేష్, దాడి అరుణ, రేగొండ వేణుమాధవ్, నారబోయిన శ్రీను, మాస శ్రీనివాస్, ఆనంతుల యాదయ్య, గాదె ఎల్లేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## జుజురు తండాలో గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన



- రూ.20 లక్షలతో పంచాయతీ భవనం నిర్మాణానికి శ్రీకారం
- గ్రామాభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకొస్తామని నేతల హామీ

**కురవి విశాల భారతి:**

కురవి మండలం జుజురు తండాలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనానికి ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం, టీపీసీసీ జనరల్ సెక్రటరీ (హెల్త్ వింగ్) డాక్టర్ వీరన్న నాయక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వీరన్న నాయక్ మాట్లాడుతూ, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జుజురు తండాకు ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్ ప్రత్యేక చొరవతో గ్రామానికి అభివృద్ధి పనులు వరుసగా మంజూరవుతున్నాయని తెలిపారు. గ్రామానికి రూ.20 లక్షలతో గ్రామ పంచాయతీ భవనం, రూ.40 లక్షలతో ఆరు సీసీ రోడ్లు, రూ.10 లక్షలతో సైడ్ డ్రైనేజీలు, రూ.12 లక్షలతో అంగన్‌వాడీ భవనం మంజూరైనట్లు తెలిపారు. గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని పేర్కొంటూ ఆయనకు గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కోసం నాలుగు గుంటల భూమిని విరాళంగా అందించిన బానోతు కామల్లీ శ్రీరామ్ దంపతులను ఘనంగా సన్మానించి అభినందించారు. వారి సేవా భావం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డీఈ జంకిలాల్, ఏఈ శ్రీనివాస్, కురవి ఎంపీడీఓ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం, జుజురు తండా పంచాయతీ కార్యదర్శి నాగేంద్ర, ఉప సర్పంచ్ శరత్, డీఆర్ కరుణాకర్, వార్డు సభ్యులు, గ్రామ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని రాజీనామా చేయాలి: బీఎస్పీ




**ఢిల్లీలో విద్యార్థులపై లాఠీచార్జ్‌ను ఖండిస్తూ మహబూబాబాద్‌లో బీఎస్పీ నిరసన**

**మహబూబాబాద్ జిల్లా విశాల భారతి:**

నీట్ పరీక్ష పేపర్ లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) రాష్ట్ర నాయకులు దార్ల శివరాజ్ డిమాండ్ చేశారు. ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన పోలీసుల లాఠీచార్జ్‌ను నిరసిస్తూ శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సెంటర్ వద్ద బీఎస్పీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా దార్ల శివరాజ్ మాట్లాడుతూ, నీట్ పరీక్ష పేపర్ లీకేజీ కారణంగా దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టివేయబడిందని ఆరోపించారు. పరీక్షల్లో న్యాయం జరుగుతుందనే నమ్మకం కోల్పోయిన అనేక మంది విద్యార్థులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని, కొందరు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితులకు కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని అన్నారు. దేశంలో నిర్వహిస్తున్న పోటీ పరీక్షలు, ఉద్యోగ అర్హత పరీక్షల పేపర్లు వరుసగా లీక్ అవుతున్నాయని, పరీక్షా వ్యవస్థపై ప్రజల విశ్వాసం దెబ్బతింటోందని విమర్శించారు. పేద, మధ్యతరగతి విద్యార్థులు కష్టపడి చదివినా, ప్రశ్నాపత్రాల లీకేజీల కారణంగా వారి శ్రమ వృథా అవుతోందని పేర్కొన్నారు. ఈ పరిణామాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కూడా వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో విద్యార్థులు శాంతియుతంగా తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు నిరసన తెలుపుతుండగా, వారిపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని దార్ల శివరాజ్ అన్నారు. ఈ ఘటనలో ఒక విద్యార్థిని తీవ్రంగా గాయపడి మృతి చెందినట్లు వచ్చిన వార్తలు బాధాకరమని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రాణాలు పోతున్నా కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై సుప్రీంకోర్టు సుమోటోగా విచారణ చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు విద్యార్థులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి మేడపాటి శ్వేత ఇందిరా, జిల్లా అధ్యక్షుడు ఎల్. విజయ్‌కాంత్, మాజీ జిల్లా అధ్యక్షుడు ఇసంపెల్లి ఉపేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు తగరం నాగన్న, ప్రధాన కార్యదర్శి ధార ప్రసాద్‌రావు, మహబూబాబాద్ అసెంబ్లీ అధ్యక్షుడు గూగులోతు నరేష్‌నాయక్, డోర్నకల్ అసెంబ్లీ అధ్యక్షుడు గుడ్డేటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీకేజీ నిరసనకు కురవి మండలంలో బంద్

**పేర్ల గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కాంపల్లి, ఉప్పరగూడెం పాఠశాలలు మూసివేత**



**మహబూబాబాద్ సిరోల్ విశాల భారతి:** నీట్ పేపర్ లీకేజీ ఘటనకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు ఇచ్చిన పిలుపు మేరకు కురవి మండలంలో బీఆర్ఎస్ మండల నాయకుడు పేర్ల గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బంద్ విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేర్ల గణేష్ ముదిరాజ్ మాట్లాడుతూ, నీట్ పేపర్ లీకేజీతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీలో తమ హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై లాఠీచార్జి చేయడం కేంద్ర ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక వైఖరికి నిదర్శనమని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే విద్యార్థుల డిమాండ్లను పరిష్కరించాలని, నీట్ పేపర్ లీకేజీకి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పేర్ల గణేష్ ముదిరాజ్ నాయకత్వంలో కాంపల్లి హై స్కూల్, ఉప్పరగూడెం పాఠశాలలను సంపూర్ణ మద్దతుతో బంద్ నిర్వహించారు. ఈ బంద్‌కు స్థానిక ప్రజలు, విద్యార్థులు, యువత మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు పెరుగు రాజు, దుంపటి వీరన్న, పిప్పళ్ల అనిల్, తల్లాడ ఉమేష్, తోట నరేష్, గూగులోత్ చంటి, గంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్‌లో ఆస్తి తగాదా.. ఇంటిపై దాడి కలకలం

- బేతోలు శివారు భజన తండాలో ఉద్రిక్త పరిస్థితులు.. వస్తువుల ధ్వంసం
- పైపులు, కట్టెలకు నిప్పంటించిన దుండగులు
- అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తతతో తప్పిన భారీ ప్రమాదం
- ఘటనాస్థలానికి చేరుకున్న కొరవి ఎస్సై సతీష్.. విచారణ ప్రారంభం




**మహబూబాబాద్, జిల్లా విశాల భారతి:** మహబూబాబాద్ జిల్లా బేతోలు శివారు భజన తండాలో ఆస్తి తగాదా నేపథ్యంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆస్తి వివాదం కారణంగా గుర్తుతెలియని వ్యక్తులు ఓ ఇంటిపై దాడి చేసి ఇంట్లోని పలు వస్తువులను ధ్వంసం చేసినట్లు సమాచారం. అనంతరం ఇంటి వద్ద ఉన్న పైపులు, కట్టెలకు నిప్పంటించడంతో మంటలు చెలరేగాయి. మంటలను గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించడంతో ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని వేగంగా మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. వారి సకాలంలో స్పందనతో మరింత నష్టం జరగకుండా నివారించగలిగారు. ఘటన సమాచారం అందుకున్న కొరవి ఎస్సై సతీష్ పోలీసు సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. బాధితులు, స్థానికులను విచారించి ఘటనకు సంబంధించిన వివరాలను సేకరిస్తున్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం ఆస్తి తగాదానే ఈ దాడికి కారణంగా భావిస్తున్న పోలీసులు, అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. దాడికి పాల్పడిన వారి గుర్తింపు, ఘటన వెనుక ఉన్న అసలు కారణాలపై విచారణ కొనసాగుతోంది. ఈ ఘటనతో భజన తండాలో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**మునుగోడు విశాల భారతి :** మాజీ మంత్రి,బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలను శుక్రవారం మునుగోడు అంబేద్కర్ చౌరస్తాలో మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మందుల సత్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు,బ్రెడ్ ప్యాకెట్లు అందజేశారు.ఈ సందర్భంగా మందుల సత్యం మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధిలో కేటీఆర్ కీలక పాత్ర పోషించారని అన్నారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిందని,రైతు సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పగిళ్ల సతీష్, సర్పంచులు నన్నూరి భూపతి రెడ్డి, పోలగోని సైదులు, జంగిలి సాంబయ్య, నకరికంటి మురళి కృష్ణ, సీనియర్ నాయకులు మారగోని అంజయ్య గౌడ్, ఈద శరత్ బాబు, నల్గొండ అంజి, నందిపాటి వెంకన్న, వేణుగోపాల్ రెడ్డి ఎడవెల్లి సురేష్, దుబ్బ రాజశేఖర్, వరికుప్పల హనుమంతు, వార్డు మెంబర్లు పందుల రాజేష్, గుర్రాల సురేష్, కందుల లింగస్వామి, చింతల లోకేష్, గ్రామ శాఖ అధ్యక్షులు వరంగటి శంకర్, సింగం సైదులు, నకరికంటి సైదులు, రెడ్డి మల్ల రామశంకర్, అయితగోని శేఖర్ సురిగి రవి, గడగోటి రాంబాబు, బోయపర్తి సురేందర్. దోటి రమేష్, కొమ్ము మల్లేష్, ఉప్పునూతల శ్రీశైలం, ఐతగోని విజయ్ సాగర్ రెడ్డి, కట్కూరి శంకర్, దోటి కర్ణాకర్, పందుల సురేష్, బండారు శ్రీనివాస్, బోయపర్తి సైదులు, గురజాల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఓటు బాధ్యతాయుతంగా చేపట్టాలి

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**అడవిదేవులపల్లి విశాల భారతి:** ఈరోజు, అడవిదేవులపల్లి మండల కేంద్రంలో అడవిదేవులపల్లి మండలానికి చెందిన సర్పంచ్‌లు, బూత్ లెవల్ ఏజెంట్లు (BLAలు)తో నిర్వహించిన సమావేశంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి BLR పాల్గొన్నారు... ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ఓటరు జాబితా ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (SIR) ప్రక్రియను అత్యంత బాధ్యతాయుతంగా చేపట్టి,అడవిదేవులపల్లి మండలంలోని ప్రతి గ్రామంలో 100 శాతం పూర్తి చేసేలా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కృషి చేయాలని సూచించారు... ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియలో ఎలాంటి అర్హులైన ఓటరు కూడా మిస్ కాకుండా ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించాలని, ప్రతి బీఎల్ఏ తమకు కేటాయించిన బూత్ పరిధిలో పూర్తి స్థాయిలో పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు... ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైన హక్కు అని, ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా సర్పంచ్‌లు, పార్టీ నాయకులు, బీఎల్ఏలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, బండి నాగేశ్వరరావు బండి నరసింహారావు సర్పంచ్‌లు, బీఎల్ఏలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మెగా పేరెంట్స్ మీటింగ్

**భద్రాచలం ,విశాల భారతి;** ప్రభుత్వం ఆదేశాల మేరకు కేజీబీవీ వేలేరు పాఠశాల లో మెగాపేరెంట్స్ మీటింగ్ జరుపుకోవడం జరిగింది ముందు పాఠశాల ప్రిన్సిపాల్ పి. సుశీల మాట్లాడుతూ అందరికి మెగాపేరెంట్స్ మీటింగ్ వచ్చినటువంటి పాఠశాల చైర్మన్ మునెమ్మ, వైస్ చైర్మన్ నిర్మల, తల్లిదండ్రులు లకు సుస్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులతోని తరగతి గదిలో లీప్ యాప్, ధీక్ష యాప్ గురించి వివరించి హోలీ స్టిక్ ప్రోగ్రెస్సీ కార్డ్స్ఇవ్వడం జరిగింది అలాగే నెట్ జీరో గురించి వివరించారు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మధ్య అవినాభావ సంబంధాల్ని మెరుగుపరిచే విధంగా ఈ మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ ఒక మంచి వేదికగా నిలుస్తుందని వ్యక్తపరిచారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పాఠశాల చైర్మన్ మునెమ్మ వైస్ చైర్మన్ నిర్మల ఉపాధ్యాయులు , కుంజా రమాదేవి ,మరియు తల్లిదండ్రులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నారాయణ జూనియర్ కళాశాలను సిజ్ చెయ్యాలి. టివియువి, టి.యస్.యఫ్



**నిజామాబాద్ జిల్లా విషయాల భారతి :** తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక మరియు తెలంగాణ స్టూడెంట్స్ ఫెడరేషన్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో, ప్రభుత్వ గుర్తింపు మరియు సంబంధిత శాఖల అనుమతులు లేకుండా నిర్వహించబడుతున్నట్లు ఆరోపణలు ఉన్న నారాయణ విద్యాసంస్థల కళాశాల భవనాన్ని సీజ్ చేసి, సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతూ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవి కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక నగర అధ్యక్షులు సుభాష్, తెలంగాణ స్టూడెంట్స్ ఫెడరేషన్ (TSF) జిల్లా కార్యదర్శి మహేష్‌రెడ్డి మాట్లాడుతూ, నిజామాబాద్ జిల్లా కేశాపూర్ వద్ద ఉన్న నారాయణ ఇంటర్మీడియట్ కళాశాల యాజమాన్యం విద్యాశాఖ నుంచి అవసరమైన అనుమతులు లేకుండానే ఒక ప్రైవేట్ భవనంలో కళాశాలను నిర్వహిస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని ఆరోపించారు. అలాగే కళాశాల షిఫ్టింగ్‌కు చట్టబద్ధమైన అనుమతులు ఉన్నాయా లేదా అనే విషయంపై వెంటనే సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సుభాష్‌నగర్‌లో నిర్వహిస్తున్న నారాయణ కళాశాల కూడా అవసరమైన అనుమతులు లేకుండానే నడుస్తోందని పేర్కొంటూ, తెలంగాణ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ నిబంధనల ప్రకారం సంబంధిత యాజమాన్యంపై చట్టపరమైన మరియు పరిపాలనా చర్యలు తీసుకోవాలని కోరారు. ఒకవేళ విచారణలో నిబంధనల ఉల్లంఘనలు నిర్ధారణ అయితే, సంబంధిత కళాశాల భవనాన్ని సీజ్ చేసి, కళాశాల యాజమాన్యంపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థుల ప్రయోజనాల పరిరక్షణ కోసం ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక నాయకులు సతీష్, సురజ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి చదువుపై దృష్టి సాధించాలి



**విశాలభారతి గూడూరు:** యువతలో చైతన్యం నింపేందుకు 9.2 కి.మీ. పరుగెత్తిన గూడూరు సీఐ వినయ్ కుమార్ – డ్రగ్స్‌కు దూరంగా ఉండి చదువుపై దృష్టి పెట్టాలని పిలుపు" గూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలో యువతలో చైతన్యం నింపేందుకు, మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా గూడూరు సీఐ శ్రీ వి. వినయ్ కుమార్ ఉదయం 9.2 కిలోమీటర్లు పరుగెత్తుకుంటూ గూడూరు మండలంలోని దామరవంచ గ్రామానికి చేరుకొని గ్రామ యువత, గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, యువత దేశ భవిష్యత్తుకు వెన్నెముకలని, తమ జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు నిరంతరం కృషి చేయాలని సూచించారు. ప్రస్తుతం మాదకద్రవ్యాలు యువతను తప్పుదోవ పట్టిస్తున్నాయని, వాటికి బానిసైతే విద్య, ఆరోగ్యం, కుటుంబ జీవితం, భవిష్యత్తు అన్నీ దెబ్బతింటాయని అన్నారు. డ్రగ్స్‌కు ఎంత దూరంగా ఉంటే అంత మంచి భవిష్యత్తును నిర్మించుకోగలరని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాలని, ప్రతిరోజూ వ్యాయామం, క్రీడలకు సమయం కేటాయించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. మొబైల్ ఫోన్లు, చెడు వ్యసనాలకు బానిస కాకుండా తమ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మంచి స్నేహితులను ఎంచుకోవడం, క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని అలవర్చుకోవడం విజయానికి మొదటి మెట్టు అని చెప్పారు. అదేవిధంగా, జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పోలీస్ ఉద్యోగాల కోసం పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందించనున్నట్లు తెలియజేస్తూ, ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకొని పోలీస్ ఉద్యోగాలను సాధించాలని పిలుపునిచ్చారు.

# నకిలీ స్థిరాస్తి పత్రాలతో రూ.4.11 కోట్ల బ్యాంకు రుణాల పొందిన ముఠా అరెస్ట్

- **తొమ్మిది మందిని అరెస్టు చేసిన కీసర పోలీసులు**
- **కీసర ఎస్ ఆర్ ఓ రహమాన్ ను సైతం అరెస్టు చేయనున్న పోలీసులు**




కీసర,విశాల భారతి : కీసర పోలీస్ స్టేషన్ లో నకిలీ స్థిరాస్తి పత్రాలు సృష్టించి బ్యాంకులను మోసం చేస్తూ రూ.4.11 కోట్ల రుణాలు పొందిన ముఠాను కీసర పోలీసులు అరెస్ట్ చేశారు.ఈ మేరకు కీసర పోలీస్ స్టేషన్ లో మల్కాజ్గిరి డీ సి పి శ్రీధర్ విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు.కీసర పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు దర్యాప్తులో అసలు భూముల యజమానుల పేర్లతో నకిలీ సేల్ డీడ్‌లు, జీపీఏలు (GPA), అగ్రిమెంట్ ఆఫ్ సేల్ పత్రాలు, మెమొరాండం ఆఫ్ డిపాజిట్ ఆఫ్ టైటిల్ డీడ్స్ (MOD) తదితర నకిలీ పత్రాలు తయారు చేసి వివిధ బ్యాంకులను మోసం చేసినట్లు పోలీసులు గుర్తించారు.ఈ కేసులో ప్రధాన నిందితులతో పాటు పలువురిని అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి నకిలీ స్థిరాస్తి పత్రాలు, డిజిటల్ ఆధారాలు, మొబైల్ ఫోన్లు, ఇతర కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రజలు భూముల కొనుగోలు, విక్రయాలు లేదా బ్యాంకు రుణాల సమయంలో పత్రాల ప్రామాణికతను సంబంధిత అధికారులతో తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని, అనుమానాస్పద లావాదేవీలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని డీసీపీ సూచించారు.ఈ కార్యక్రమంలో ఎసిపి చక్రపాణి,సి ఐ ఆంజనేయులు,డి ఐ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాకారం జాగీర్‌లో కేటీఆర్ జన్మదిన వేడుకలు

- **అనాథాశ్రమంలో సేవా కార్యక్రమాలు నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు**



**మొయినాబాద్, జూలై 24(విశాలభారతి):** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని మొయినాబాద్ మండలం బాకారం జాగీర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. గ్రామంలోని శాంతి అనాథాశ్రమంలో జరిగిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి, ఆశ్రమంలోని చిన్నారులకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కొంతం నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కేటీఆర్ ప్రజాసేవ, తెలంగాణ అభివృద్ధికి చేసిన కృషిని కొనియాడుతూ, ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ వార్డు సభ్యులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దర్యాప్తు బలమైనా కోర్టులో ఎందుకు విఫలం?

**తెలంగాణ పోలీస్ అకాడమీ వెబినార్‌లో నిపుణుల విశ్లేషణ**

**రాజేంద్రనగర్, విశాల భారతి:**



నాణ్యమైన దర్యాప్తు జరిగినప్పటికీ కోర్టుల్లో కేసులు ఎందుకు విఫలమవుతున్నాయనే అంశంపై ఆర్‌బీ వీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక వెబినార్ నిర్వహించారు. "అన్నట మీ అఫ్ ఆన్ యాకక్విట్టల్ : వైయ్ గుడ్ ఇన్వెస్టిగేషన్స్ ఫెయిల్ ఇన్ కోర్ట్స్ " అనే అంశంపై రాష్ట్రవ్యాప్తంగా సబ్ ఇన్‌స్పెక్టర్లు మరియు పై స్థాయి పోలీసు అధికారులకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. సుప్రీంకోర్టు అడ్వకేట్ పీయూష్ రాజ్ రిసోర్స్ పర్సన్‌గా పాల్గొని, దర్యాప్తులో జరిగే చిన్నపాటి లోపాలే కోర్టులో కేసులు బలహీనపడటానికి ప్రధాన కారణమవుతున్నాయని వివరించారు. బలమైన ఆధారాలు ఉన్నా, సాంకేతిక మరియు విధానపరమైన తప్పిదాల వల్ల నిందితులు నిర్దోషులుగా విడుదలయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన *"సెవెన్ కిల్లర్స్ అఫ్ గుడ్ ఇన్వెస్టిగేషన్ "*గా పేర్కొన్న ఏడు ముఖ్య లోపాలను వివరించారు. ఎఫ్ఐఆర్ నమోదు లోపాలు, నేరస్థల పరిరక్షణలో వైఫల్యాలు, సాక్షుల వాంగ్మూలాల నమోదు లోపాలు, టెస్ట్ ఐడెంటిఫికేషన్ పరేడ్‌లో పొరపాట్లు, స్వాధీనం చేసుకున్న వస్తువుల చైన్ ఆఫ్ కస్టడీ లోపాలు, ఎలక్ట్రానిక్ సాక్ష్యాల చట్టబద్ధతలో లోపాలు, కోర్టులో దర్యాప్తు అధికారుల సాక్ష్యం సమయంలో జరిగే తప్పిదాలు వంటి అంశాలు కేసులను ప్రభావితం చేస్తున్నాయని చెప్పారు. వెబినార్‌లో తెలంగాణ పోలీస్ అకాడమీలో శిక్షణ పొందుతున్న ప్రొబేషనరీ డిప్యూటీ సూపరింటెండెంట్స్ ఆఫ్ పోలీస్‌లు , ఇండోర్ ఫ్యాకల్టీ అధికారులు ప్రత్యక్షంగా పాల్గొన్నారు. రాష్ట్రంలోని అన్ని యూనిట్లలోని ఎస్ఐలు మరియు పై స్థాయి అధికారులు ఆన్‌లైన్ ద్వారా కార్యక్రమాన్ని వీక్షించారు. అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిస్త్, ఐపీఎస్, డీజీపీ & డైరెక్టర్ ఆదేశాలు, చొరవతో నిర్వహించిన ఈ వెబినార్ పోలీసు అధికారుల దర్యాప్తు నైపుణ్యాలను మెరుగుపరచడంలో కీలకంగా ఉపయోగపడుతుందని అధికారులు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 285 మంది అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో అకాడమీ అసిస్టెంట్ డైరెక్టర్ వేమా శ్రీనివాసరెడ్డి, డీఎస్పీలు సతీష్‌కుమార్, పి.జీ. రెడ్డి, ఆదూరి శ్రీనివాసరావు, దేవారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విప్లవ సాంస్కృతిక ధృవతార అరుణోదయ నాగన్నకు విప్లవ జోహార్లు



- **నాగన్న పేరు కాదు... రెండు తరాల ఉద్యమ చైతన్య స్వరం:**
- **తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోకన్నా.**

**మహబూబాబాద్ జిల్లా విశాల భారతి:**

అరుణోదయ నాగన్న ఒక వ్యక్తి మాత్రమే కాదని, తెలుగు నేల నలుమూలలా రెండు తరాల ఉద్యమాభిమానులను, ప్రజలను చైతన్యపరిచిన విప్లవ సాంస్కృతిక స్వరమని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోకన్నా అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా పార్టీ కార్యాలయంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో, పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సనప పొమ్మయ్య అధ్యక్షతన అరుణోదయ నాగన్న సంతాప సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన కామ్రేడ్ అశోకన్నా నాగన్న జీవిత విశేషాలను, ఆయన విప్లవ సాంస్కృతిక ప్రస్థానాన్ని స్మరించుకున్నారు. ఆయన మాట్లాడుతూ, ఎమర్జెన్సీ చీకట్లను చీల్చుకుంటూ సైరన్ మోతలా గర్జించిన ధిక్కార గళం నాగన్నదేనని అన్నారు. విప్లవ గీతాలు, పద్యాలు, బుర్రకథ, ఒగ్గుకథ వంటి ఏ కళారూపమైనా నాగన్న గొంతులో ప్రజలను కదిలించే శక్తిగా మారేదని కొనియాడారు. ఎమర్జెన్సీ కాలంలో రాజ్యపు బూటకపు ఎన్‌కౌంటర్‌కు బలైన అమరుడు శ్రీపాద శ్రీహరి జన్మస్థలం రాజారంలో జన్మించిన నాగన్న, ఆయన వారసత్వాన్ని స్వీకరించి ఎమర్జెన్సీ ముగిసిన వెంటనే స్వగ్రామాన్ని విడిచి ప్రజా ఉద్యమాల కోసం ఊరూరా తిరుగుతూ తన జీవితాన్నే ప్రజా గానంగా మలిచారని పేర్కొన్నారు. దాదాపు ఐదు దశాబ్దాల పాటు సాగిన తన విప్లవ సాంస్కృతిక ప్రయాణంలో నాగన్న ప్రతి గ్రామానికి చేరి, ప్రతి పోరాటానికి పాటగా నిలిచారని అన్నారు. పీడిత, శ్రమజీవుల జీవితాలను ప్రతిబింబించే ఎన్నో గీతాలను రచించి, దోపిడీ వ్యవస్థపై జీవితాంతం పోరాడిన సాంస్కృతిక యోధుడిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. ప్రస్తుతం దేశంలో మనువాద-ఫాసిస్టు సంస్కృతి ప్రజాస్వామిక, లౌకిక, వామపక్ష శక్తులపై అణచివేతను మరింత తీవ్రతరం చేస్తోందని అశోకన్నా ఆందోళన వ్యక్తం చేశారు. హంతక దాడులు, పాశవిక నిర్బంధాల ద్వారా ప్రజల గొంతును నొక్కే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో కవులు, కళాకారులు తమ కలంతో, గళంతో ప్రజల పక్షాన నిలబడి ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. సామ్రాజ్యవాద, దోపిడీ సంస్కృతిని తన కళ ద్వారా నిరంతరం సవాలు చేసిన నాగన్న మార్గంలోనే నేటి తరం కవులు, కళాకారులు నడవాలని, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ శ్రామిక, పీడిత ప్రజల తరఫున సాంస్కృతిక పోరాటాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఈ సంతాప సభలో పి.ఓ.డబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అరెం కోటక్క, పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు వంగూరు వెంకన్న, పి.ఓ.డబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు గోనె భాగ్యలక్ష్మి, అనురాధతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొని అరుణోదయ నాగన్నకు నివాళులర్పించారు.



# ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో ఆరుతడి పంటలపై దృష్టి సారించాలి

**అదనపు కలెక్టర్ భుజంగరావు**

**నిజామాబాద్ జిల్లా, విశాల భారతి**




ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో రైతులు నీటి వినియోగం తక్కువగా ఉండే ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించేలా అవగాహన కల్పిస్తున్నామని అదనపు కలెక్టర్ వి.భుజంగరావు అన్నారు. పంటల మార్పిడి విధానం ద్వారా సమకూరే ప్రయోజనాల గురించి వివరిస్తూ, రైతులు ముందుకు వచ్చేలా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు శుక్రవారం ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, విద్య, గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయ తదితర శాఖల అధికారులతో విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ, పంటల సాగు, సీజనల్ పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. విద్యార్థులకు 2 జతల ఏకరూప దుస్తులు త్వరగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. 1వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు విద్య అభ్యసించే విద్యార్థులందరికీ 2 జతల ఏకరూప దుస్తులు ఆగస్టు 25వ తేదీలోగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎల్ నినో వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటల సాగు వైపు అవగాహన కల్పించి రైతులను ప్రోత్సహించాలని, కందులు, పెసర్లు, కూరగాయల పంటల సాగు శ్రేయస్కరం అని రైతులకు సూచించాలని తెలిపారు. సిజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. వీ.సీ అనంతరం అదనపు కలెక్టర్ భుజంగరావు అధికారులతో సమావేశమై సూచనలు చేశారు. ప్రతి రైతుకు అవగాహన కల్పించేలా వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు, భూగర్భ జల శాఖ అధికారులు కృషి చేయాలని, ప్రజాప్రతినిధుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక విధాలుగా తోడ్పాటును అందిస్తోందని, అర్హులైన ప్రతి రైతు ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తులు నిర్ణీత గడువు లోపు అందేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధికారుల పరస్పర సమన్వయంతో పని చేస్తూ సకాలంలో విద్యార్థులు అందరికీ ఏకరూప దుస్తులు అందేలా కృషి చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సాయన్న, జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, ముఖ్య ప్రణాళిక అధికారి కిషన్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఓయూలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను పంపిణీ చేసిన కొమ్మనబోయిన సైదులు.**



**ముషీరాబాద్, విశాల భారతి:** తెలంగాణ రాష్ట్ర మాజీ ఐటీ శాఖ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొమ్మనబోయిన సైదులు యాదవ్ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ లో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఆర్ట్స్ కాలేజ్ ముందు కేటీఆర్ జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో నిర్వహించిన బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ నాయకులు, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటి, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొమ్మనబోయిన సైదులు యాదవ్ మాట్లాడుతూ, తెలంగాణ అభివృద్ధికి కేటీఆర్ విశేష కృషి చేశారని అన్నారు. భవిష్యత్తులో కూడా ఆయన నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. కేటీఆర్‌కు ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు.అలాగే బీఆర్ఎస్ పార్టీ క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం కావాలని, ప్రజలకు మరింత సేవ చేసే దిశగా ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు బీపంగి పవన్, వంశీ, సాయి కిరణ్, సూర్యప్రకాశ్, చింటూ రెడ్డి, గణేష్, నవీన్, ఓంకార్, ప్రభాకర్, మనోజ్ గౌడ్, రాకేష్, సురేందర్, రాఘవేంద్ర, రాజశేఖర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# నార్సింగిలో జగన్నాథ రథయాత్ర ఘనంగా నిర్వహణ

**విద్యార్థుల సంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి**



**రాజేంద్రనగర్, విశాల భారతి :** నార్సింగి గ్రామంలోని నాగార్జున గ్రూప్ ఆఫ్ స్కూల్స్ – శారదా విద్యానికేతన్‌లో ఈరోజు జగన్నాథ రథయాత్ర వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రథయాత్రను డి .సి .సి చల్లా నరసింహా రెడ్డి , పూర్ణిమ భరత్ కుమార్ , ఇస్కాన్ టెంపుల్ ప్రతినిధులు, క్యాతం అశోక్ యాదవ్ , మార్కెట్ కమిటీ చైర్మన్ కొట్టా వేణు గౌడ్ , మాజీ కౌన్సిలర్ ఉషారాణి ,కైరంకొండ వినోద్ కుమార్ , మాజీ ఎంపీటీసీ జల్లి సాయిరాం ముదిరాజ్ లాంఛనంగా ప్రారంభించారు. స్కూల్ ప్రాంగణం నుంచి ప్రారంభమైన రథయాత్ర లక్ష్మమ్మ గుడి వరకు భక్తి వాతావరణంలో సాగింది. జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్ర దేవి విగ్రహాలను అందమైన అలంకారాలతో అలంకరించి, మేళతాళాల మధ్య రథంపై ప్రతిష్ఠించారు. ముఖ్య అతిథుల చేతుల మీదుగా రథం ప్రయాణం ప్రారంభమైంది. వందలాది మంది విద్యార్థులు, తల్లిదండ్రులు, పురప్రముఖులు ఉత్సాహంగా పాల్గొని రథాన్ని లాగుతూ తమ భక్తిని చాటుకున్నారు. విద్యార్థులు జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్రతో పాటు దశావతారాల వేషధారణలో ఆకట్టుకున్నారు. లెజిమ్స్, దాండియా, కోలాటం ప్రదర్శనలు ఉత్సాహంగా సాగి, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించాయి. ఈ కార్యక్రమంలో సుమారు రెండు వేల మందికి ప్రిన్సిపాల్ నీరజా మేడమ్ ఆధ్వర్యంలో ప్రసాదం పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమం మొత్తం భక్తి, ఉత్సాహం, సాంస్కృతిక వైభవంతో నిండిపోయింది.

# తెలంగాణలో అధికార దిశగా అడుగులు వేస్తాం

**ఆర్.పి.ఐ (బీమ్ రావ్ అంబేద్కర్) పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్.**




**ముషీరాబాద్,విశాల భారతి:** తెలంగాణ రాష్ట్రంలో ఆర్ పి ఐ (బీమ్ రావ్ అంబేద్కర్) పార్టీని బలోపేతం చేసి అధికారం దిశగా అడుగులు వేస్తామని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం నగరం లోని ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్రస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ కి రాజీనామా చేసిన నీరెడ్డి లక్ష్మణ్, కే రాజ్ కుమార్, తార, లక్ష్మణ్ ఆర్ పి ఐ పార్టీలో చేరారు. అనంతరం గాలి వినోద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బహుజన రాజ్యం స్థాపించాలంటే అది అంబేద్కర్ ఆలోచన విధానం తోనే సాధ్యమని ఆయన అడుగుజాడల్లో నడుస్తున్న ఆర్ పి ఐ పార్టీ తోనే సాధ్యమని తెలిపారు. ఈ సమావేశంలో అశోక్ నాయక్, రాజ్ కుమార్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# మొయినాబాద్‌లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన బీఆర్ఎస్ నాయకులు**

**మొయినాబాద్, జూలై 24(విశాలభారతి):** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని మొయినాబాద్ మండలంలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండల అధ్యక్షుడు దారెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మొయినాబాద్ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొంపల్లి అనంతరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొయినాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కొంపల్లి అనంతరెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ఐటీ రంగ అభివృద్ధికి కేటీఆర్ విశేష కృషి చేశారని, యువతకు స్ఫూర్తిగా నిలిచారని పేర్కొన్నారు. ప్రజాసేవే లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చిన కేటీఆర్ తన నాయకత్వంతో బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో కొత్త నరసింహారెడ్డి, రాహుఫ్ భాయ్, పాటీ జగన్మోహన్ రెడ్డి, కొత్త మాణిక్ రెడ్డి, తిరుపతి రెడ్డి, చదువు రాంచందర్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అటవీ శాఖ ఉద్యోగ రక్షణ కల్పించండి

**డిప్యూటీ సీఎం కు వినతి పత్రం అందజేసిన అటవీ ఉద్యోగులు**

**అశ్వాపురం, విశాల భారతి :**

అటవీ శాఖలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు పటిష్టమైన భద్రతను కల్పించాలని కోరుతూ శుక్రవారం ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కు కు అటవీ శాఖ ఉద్యోగులు వినతి పత్రాన్ని అందజేశారు. మణుగూరులో అభివృద్ధి పనులు ప్రారంభానికి వచ్చిన ఆయనను కలిసిన ఉద్యోగులు దట్టమైన అటవీ ప్రాంతంలో విధినిర్వహణలో ఉన్న ఉద్యోగుల పై వలస గిరిజనులు దాడులకు పాల్పడుతున్నారని ఆయనకు వివరించారు. రిజర్వ్ ఫారెస్ట్ లో నిరాయుదంగా వనరక్షణ బాధ్యతలు చేపడుతున్న అట్టివిశాఖ సిబ్బందిపై పోడు పేరుతో భూముల ఆక్రమణకు పాల్పడుతున్న వారిని కట్టడి చేస్తున్న క్రమంలో మూకుమ్మడిగా తమపై దాడులకు పాల్పడుతుండటం ఇబ్బందికర పరిస్థితులు తలెత్తుతున్నాయని వారు గోడు వెళ్ళవచ్చుకున్నారు. ఇటీవల మనుబోతుల గూడెం, వేములూరు గ్రామాల సమీపంలోని అటవీ భూములలో ప్లాంటేషన్ నిర్వహించేందుకు వెళ్లిన తమపై వలస గిరిజనులు అడ్డుకున్నారని పరస్పరం జరిగిన వివాదంలో తమ మహిళా ఉద్యోగులకు కూడా గాయాలయ్యాయి అన్నారు. ఈ ఘటనలో ఆ ప్రాంత బీట్ అధికారి పూనెం సంపత్ ను ఫారెస్ట్ ఉన్నతాధికారులు సస్పెండ్ చేయడంతో పాటు మరికొందరికి నోటీసులు ఇవ్వడం తమను తీవ్రంగా కలిసివేసిందన్నారు. సస్పెన్షన్ చేసిన సిబ్బందిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని విన్నవించుకున్నారు. అదేవిధంగా తమ సమస్యలపై దృష్టి సారించి అటవీ సంరక్షణను చేపడుతున్న ఉద్యోగుల విధినిర్వాహనకు ఆటంకం కలిగించే వారిపై చర్యలు చేపట్టి తమకు రక్షణ కల్పించాలని ఉప ముఖ్యమంత్రి కి వివరించారు. వినతి పత్రం అందజేసిన వారిలో అటవీ శాఖ ఉద్యోగులు పద్దం ఎర్రయ్య, బాబురావు, శశిరేఖ, శాంతి ఉన్నారు.



## షాదాన్ హాస్పిటల్–కాళీ మందిర్ మార్గంలో యుటర్న్ ఏర్పాటుపై సంయుక్త తనిఖీ






**రాజేంద్రనగర్, విశాల భారతి :** షాదాన్ హాస్పిటల్ నుండి కాళీ మందిర్ వరకు కొనసాగుతున్న మీడియన్ పనుల నేపథ్యంలో, సురక్షితమైన యుటర్న్ ఏర్పాటు చేయాలన్న స్థానిక నివాసితుల అభ్యర్థనపై సంయుక్త తనిఖీ నిర్వహించారు. ఆల్ కాలనీస్ ఫెడరేషన్ (వార్డులు 121, 122 & 123) ప్రతినిధులు, నర్సింగి ట్రాఫిక్ పోలీసులు, జిహెచ్ఎంసి అధికారులు కలిసి ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ తనిఖీలో ఆల్ కాలనీస్ ఫెడరేషన్ అధ్యక్షుడు వినయ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు నదీమ్, ప్రధాన కార్యదర్శి నరేందర్ బాబు, కార్యవర్గ సభ్యుడు విజయ్ పద్మనాభన్ పాల్గొన్నారు. అలాగే జిహెచ్ఎంసి ఏఈ నాగి రెడ్డి కూడా హాజరయ్యారు. ట్రాఫిక్ రద్దీకి అంతరాయం కలగకుండా, ఐఆర్సి మార్గదర్శకాలు మరియు ట్రాఫిక్ నిబంధనలకు అనుగుణంగా యుటర్న్ ఏర్పాటు చేసే స్థలాన్ని ఖరారు చేయడం ఈ తనిఖీ ప్రధాన ఉద్దేశ్యంగా అధికారులు తెలిపారు. పరిశీలన అనంతరం, ఈ ప్రతిపాదనను సీనియర్ అధికారులకు సమర్పించి, నిబంధనలకు అనుగుణంగా త్వరలో అమలు చేస్తామని ట్రాఫిక్ అధికారులు హామీ ఇచ్చారు. ఈ క్రమంలో, ట్రాఫిక్ పోలీస్ శాఖ భద్రతా ప్రమాణాల ప్రకారం యుటర్న్ ఆమోదం కోసం అధికారిక ప్రతిపాదనను పంపనుండగా, జిహెచ్ఎంసి సీనియర్ అధికారుల అనుమతి వచ్చిన తర్వాత మాత్రమే మీడియన్ ఓపెనింగ్ ఏర్పాటు చేయనుంది. స్థానిక ప్రజల భద్రత మరియు ట్రాఫిక్ సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ చర్యలు చేపడుతున్నామని అధికారులు వెల్లడించారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓటరు నమోదు పత్రాల అందజేత



**విశాల భారతి, అబ్దుల్లాపూర్‌మెట్ :** భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా పెద్దఅంబర్‌పేట్ డివిజన్ పరిధిలోని పసుమాముల గ్రామ వార్డు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొత్తపల్లి సంతోష్ రెడ్డి, ఎరుకలి నవకాంత్ గౌడ్ తమ ఓటరు నమోదు ఎన్యూమరేషన్ పత్రాలను బీఎల్‌వో తులసిగారి మల్లేష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారు అర్హులైన ప్రతి ఓటరు ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగస్వాములై తమ ఓటరు నమోదు పత్రాలను సకాలంలో సమర్పించాలని కోరారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన హక్కు అని, ప్రతి ఒక్కరూ తమ వివరాలను సరిచేసుకుని ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులపై పోలీస్ దాడి ప్రజాస్వామ్యానికి మచ్చ



**విశాల భారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై పోలీసులు దాడి చేయడాన్ని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా స్రవంతి మాట్లాడుతూ...ప్రజాస్వామ్య దేశంలో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేయడం ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన హక్కు అని పేర్కొన్నారు. అలాంటి విద్యార్థులపై లాఠీచార్జ్ చేయించడం ద్వారా ప్రశ్నించే గొంతులను అణిచివేయాలని చూడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు.విద్యార్థులు లేవనెత్తిన డిమాండ్లపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి, వారితో చర్చలు జరిపి సమస్యలకు పరిష్కారం చూపాలని ఆమె కోరారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.దేశంలో జరిగిన పేపర్ లీకేజీల వల్ల కోట్లాది మంది విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేసిన సూర స్రవంతి, పేపర్ లీకేజీకి బాధ్యులైన వారిపై వెంటనే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అప్పుడే కష్టపడి చదివే పేద విద్యార్థులకు న్యాయం జరుగుతుందని అన్నారు. భవిష్యత్తులో పేపర్ లీకేజీలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం కఠినమైన వ్యవస్థను అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

## హయత్‌నగర్ కోర్టు సమస్యలపై క్షేత్రస్థాయి పరిశీలన

**డ్రైనేజీ, రైన్‌వాటర్ అవుట్‌లెట్లు, స్ట్రీట్‌లైట్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు నవజీవన్ రెడ్డి ఆదేశం**



**విశాల భారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** హయత్‌నగర్ కోర్టు పరిసర ప్రాంతంలో నెలకొన్న డ్రైనేజీ, రైన్‌వాటర్ అవుట్‌లెట్లు, స్ట్రీట్‌లైట్ల సమస్యలను మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కోర్టు ప్రాంతంలో మౌలిక వసతుల లోపంతో న్యాయవాదులు, కోర్టుకు వచ్చే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే ఫిర్యాదుల నేపథ్యంలో ఆయన సంబంధిత అధికారులతో కలిసి పరిస్థితిని సమీక్షించారు. పలువురు న్యాయవాదులు సమస్యలను ఆయన దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించిన నవజీవన్ రెడ్డి, జలమండలి మేనేజర్ ప్రియాంకతో పాటు స్ట్రీట్‌లైట్ విభాగం సిబ్బందిని సంఘటనా స్థలానికి తీసుకెళ్లి డ్రైనేజీ వ్యవస్థ, వర్షపు నీటి పారుదల కోసం ఏర్పాటు చేసిన రైన్‌వాటర్ అవుట్‌లెట్లు, పనిచేయని వీధి దీపాలను పరిశీలించారు. ఈ సందర్భంగా నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ.. కోర్టు వంటి ప్రజా ప్రాధాన్యం ఉన్న ప్రాంతంలో డ్రైనేజీ సరిగా లేకపోవడం, రైన్‌వాటర్ అవుట్‌లెట్లు మూసుకుపోవడం, స్ట్రీట్‌లైట్లు పనిచేయకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీ లైన్లను శుభ్రం చేయడంతో పాటు రైన్‌వాటర్ అవుట్‌లెట్లను పునరుద్ధరించాలని, పనిచేయని స్ట్రీట్‌లైట్లను తక్షణమే మరమ్మతులు చేసి వెలుగులు పునరుద్ధరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన మౌలిక వసతులు అందించడం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత అని, ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తానని నవజీవన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో జలమండలి మేనేజర్ ప్రియాంక, హయత్‌నగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు గంగాని శ్రీనివాస్, హయత్‌నగర్ కోర్టు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ పంతులు, ప్రధాన కార్యదర్శి ఎ. రామ్ మోహన్, లేడీ ప్రతినిధి భార్గవి, స్పోర్ట్స్ సెక్రటరీ మసీదు శివ, కార్యవర్గ సభ్యులు సాయికృష్ణ, గోపిశంకర్, మాధురి, పద్మ, సతీష్ రాజా, సాంబశివుడు, బార్ సభ్యులు కె. సురేందర్ రెడ్డి, హేమంత్ ప్రవీణ్, శంకర్ మంచాల, మేకల సతీష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తింపు కమిటీతో ఉద్యమకారుల పోరాటం ఫలించింది

**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్**

**ముషీరాబాద్, విశాల భారతి:**

సీఎం రేవంత్ రెడ్డి చొరవతో ఉద్యమకారుల గుర్తింపు కమిటీతో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం 9 సంవత్సరాల పోరాటం ఫలించిందని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ తెలిపారు. ప్రతి ఉద్యమకారుడికి న్యాయం జరిగే వరకు ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం లోయర్ ట్యాంక్ బండ్ వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణ ఉద్యమ కారులను రాజకీయ పార్టీలు, ఉద్యమ నాయకులు మరచిపోయిన సమయంలో వారి ఆత్మగౌరవం, సంక్షేమం కోసం తొమ్మిది సంవత్సరాల క్రితం తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఏర్పాటై నిరంతరం ఉద్యమం కొనసాగించిందని తెలిపారు. జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో అమలవుతున్న సంక్షేమ విధానాల మాదిరిగానే తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులకు ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేయాలని అప్పటి ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు ను పలుమార్లు కోరామని పేర్కొన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా 33 జిల్లాలు, 584 మండలాల్లో విస్తృతంగా పర్యటిస్తూ ఉద్యమకారులను ఐక్యం చేసి, వారి సమస్యలను ప్రభుత్వాలు, రాజకీయ పార్టీల దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ అంశాన్ని రాష్ట్ర రాజకీయ అజెండాగా మార్చడంలో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం కీలక పాత్ర పోషించిందన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చించడంలో ఫోరం ప్రధాన పాత్ర పోషించిందని, అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడంలో ఉద్యమకారుల మద్దతు కూడా కీలకమైందన్నారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ ఏర్పాటు కావడం ఉద్యమకారుల ఐక్య పోరాట ఫలితమని పేర్కొన్నారు. గత 16 రోజులుగా కమిటీ వివిధ వర్గాల ఉద్యమ నాయకులు, నాయకురాళ్లు, సంఘాలతో సమావేశమై అభిప్రాయాలు సేకరిస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగమైన ప్రతి ఒక్కరి అభిప్రాయాలను తెలుసుకోవాల్సిన బాధ్యత కమిటీపై ఉందన్నారు. అవకాశం రాలేదనే కారణంతో ఎవరూ నిరాశ చెందవద్దని, గుర్తింపు కమిటీ సభ్యులను విమర్శించకుండా వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి నిజమైన తెలంగాణ ఉద్యమకారుడికి న్యాయం జరిగేలా అందరూ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.



## ధర్నా చౌక్‌పై మాట్లాడే అర్హత బీఆర్ఎస్‌కు లేదు

- **చిలుక మధుసూదన్ రెడ్డి**
- **అధికారంలో ఉండగా ప్రజల గొంతు నొక్కి.. ఇప్పుడు ప్రజాస్వామ్యం పేరుతో డ్రామాలు చేస్తున్నారని కేటీఆర్, హరీశ్‌రావుపై మండిపాటు**
- **కాంగ్రెస్ ప్రభుత్వమే నిరసన హక్కును పునరుద్ధరించిందని వ్యాఖ్య**

**విశాల భారతి, అబ్దుల్లాపూర్ మెట్ :**



హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'విద్యార్థి యువశక్తి గర్జన' కార్యక్రమంలో చేసిన వ్యాఖ్యలపై గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి తీవ్ర స్థాయిలో స్పందించారు. ప్రజాస్వామ్యం, నిరసన హక్కుల గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ నాయకత్వానికి లేదని ఆయన విమర్శించారు.ఈ సందర్భంగా చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, ఉద్యోగ సంఘాలు ధర్నాలు చేయకుండా ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌ను మూసివేసిన విషయాన్ని తెలంగాణ ప్రజలు మరచిపోలేదన్నారు. ప్రజల సమస్యలు చెప్పుకునే వేదికనే తొలగించిన నాయకులు నేడు ప్రజాస్వామ్య పరిరక్షకులమంటూ మాట్లాడటం రాజకీయ అవకాశవాదానికి నిదర్శనమని విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాస్వామ్య విలువలను పునరుద్ధరిస్తూ ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌ను తిరిగి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారని తెలిపారు. అధికార పార్టీని ప్రశ్నించే హక్కు ప్రతిపక్షాలకు ఉండాలనే ఉద్దేశంతో ధర్నా చౌక్‌ను పునరుద్ధరించడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాస్వామ్య నిబద్ధతకు నిదర్శనమన్నారు. అలాంటి వేదికను ఉపయోగించుకుని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్నే విమర్శించడం బీఆర్ఎస్ ద్వంద్వ వైఖరికి అద్దం పడుతోందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజల గొంతును అణచివేసి, ఇప్పుడు అదే వేదికపై నిలబడి ప్రజాస్వామ్యం గురించి ఉపన్యాసాలు ఇవ్వడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమేనని విమర్శించారు. విద్యార్థులు, యువత సమస్యలపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే బీఆర్ఎస్ తమ పాలనలో జరిగిన ప్రశ్నాపత్రాల లీకేజీలు, నిరుద్యోగుల సమస్యలు, ఉద్యోగ నియామకాల జాప్యంపై ముందుగా సమాధానం చెప్పాలని చిలుక మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రజల జ్ఞాపకశక్తి తక్కువగా ఉందని భావించి రాజకీయ నాటకాలు ఆడితే ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. కేటీఆర్, హరీశ్‌రావు చేస్తున్న వ్యాఖ్యలు పూర్తిగా రాజకీయ లబ్ధి కోసమేనని, ప్రజల సమస్యల పరిష్కారంపై వారికి చిత్తశుద్ధి ఉంటే నిర్మాణాత్మక సూచనలు చేయాలని సూచించారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, విమర్శలు చేసే ముందు బీఆర్ఎస్ తన గత పాలనను ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని చిలుక మధుసూదన్ రెడ్డి హితవు పలికారు.

## ఎస్ఎఫ్ఐ పిలుపుతో మొయినాబాద్‌లో విద్యాసంస్థల బంద్

**విద్యార్థుల సమస్యల పరిష్కారం కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన**




**మొయినాబాద్, జూలై 24(విశాలభారతి):** విద్యార్థి సమస్యల పరిష్కారం, నీట్ పరీక్ష వ్యవహారంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ పిలుపు మేరకు మొయినాబాద్ మండలంలో విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. మండల కేంద్రంలోని కనకమామిడి ప్రభుత్వ పాఠశాల, అమ్దాపూర్ ప్రభుత్వ పాఠశాలలో బంద్ విజయవంతమైనట్లు ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు రేశ్వంత్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన ఘటనపై పారదర్శక విచారణ చేపట్టాలని, నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు రూ.1 కోటి నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, ఎన్‌టీఏను రద్దు చేయాలని, వీబీఎస్ఏ బిల్లును వెనక్కి తీసుకోవాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు నవీన్, సోనూ, వికాస్, సంపత్‌తో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## మొయినాబాద్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి

**పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం**




**మొయినాబాద్, జూలై 24(విశాలభారతి):** ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పోలీస్ కమిషనర్ డా. తరుణ్ జోషి, ఐపీఎస్ శుక్రవారం మొయినాబాద్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి విస్తృతంగా తనిఖీ నిర్వహించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ పెట్రోల్ బంక్‌ను పరిశీలించి, అక్కడి రికార్డులు, భద్రతా ఏర్పాట్లు, నిర్వహణ విధానాన్ని సమీక్షించి సంబంధిత నిర్వాహకులకు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్‌లో కేసుల నిర్వహణ, రికార్డులు, దర్యాప్తు పురోగతిని పరిశీలించిన కమిషనర్ పెండింగ్ కేసులను వేగంగా, నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రేవ్ అన్‌డిటెక్టెడ్ (UI) కేసుల ఛేదనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణ, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని, విజిబుల్ పోలీసింగ్‌ను పెంచి ప్రజల్లో భద్రతాభావాన్ని కల్పించాలని సూచించారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టడంతో పాటు, CCTNS, ఈసాక్షి (eSakshi) వ్యవస్థలను సమర్థవంతంగా వినియోగించి దర్యాప్తు నాణ్యతను మెరుగుపరచాలని ఆదేశించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పోలీసింగ్‌లో విస్తృతంగా వినియోగించాలని కూడా సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటి హరితహారం కార్యక్రమాల ప్రాధాన్యతను వివరించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల జోన్ డీసీపీ యోగేష్ గౌతమ్, ఐపీఎస్, చేవెళ్ల ఏసీపీ బి. కిషన్, మొయినాబాద్ ఎస్‌హెచ్‌ఓ వై. మల్లికార్జున రెడ్డి, డీఐ సి.హెచ్. ఉపేందర్‌తో పాటు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు లక్ష పుష్పార్చన మహోత్సవం

**తొలి ఏకాదశి సందర్భంగా శ్రీ స్వయంభు లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఉదయం 9 గంటలకు ప్రత్యేక పూజలు – భక్తులకు దేవాలయ కమిటీ ఆహ్వానం**



**విశాల భారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని గౌరాయిగూడెంలోని శ్రీ స్వయంభు లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో నేడు (శనివారం) ఉదయం 9 గంటలకు అత్యంత వైభవంగా లక్ష పుష్పార్చన మహోత్సవం నిర్వహించనున్నట్లు దేవాలయ కమిటీ ప్రకటించింది. ఈ మహోత్సవంలో భక్తుల గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి లక్ష పుష్పాలతో అర్చన చేయనున్నారు. సనాతన ధర్మంలో పుష్పార్చనకు విశిష్టమైన స్థానం ఉందని, భక్తితో సమర్పించే ఒక్క పుష్పాన్ని కూడా భగవంతుడు ఆనందంగా స్వీకరిస్తాడని దేవాలయ కమిటీ పేర్కొంది. శ్రీమద్భగవద్గీతలో శ్రీకృష్ణ పరమాత్మ చెప్పిన పత్రం పుష్పం ఫలం తోయం యో మే భక్త్యా ప్రయచ్ఛతి అనే సందేశం భక్తి గొప్పతనాన్ని చాటుతుందని వివరించింది.శ్రీ లక్ష్మీనరసింహస్వామివారికి లక్ష పుష్పాలతో అర్చన చేయడం ద్వారా కుటుంబాల్లో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, విద్య, ఉద్యోగం, వ్యాపారాభివృద్ధి, సంతాన సౌభాగ్యం కలగాలని భక్తులు ప్రార్థిస్తారని కమిటీ తెలిపింది. ప్రహ్లాదుడిని రక్షించిన కరుణామూర్తి శ్రీ లక్ష్మీనరసింహస్వామి తనను ఆశ్రయించిన ప్రతి భక్తుడిని కాపాడతాడనే విశ్వాసంతో ఈ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొంది.ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన భక్తులు రూ.501 సమర్పించినట్లయితే వారి గోత్రనామాలతో ప్రత్యేక లక్ష పుష్పార్చన నిర్వహిస్తామని దేవాలయ కమిటీ వెల్లడించింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపింది. తొలి ఏకాదశి పుణ్యదినాన జరిగే ఈ పవిత్ర మహోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ స్వయంభు లక్ష్మీనరసింహస్వామివారి దివ్య అనుగ్రహాన్ని పొందాలని దేవాలయ కమిటీ చైర్మన్ నెల్లూరి రాజు, వైస్ చైర్మన్ చెంచాల శ్రీనివాస్, డైరెక్టర్లు నిరుడు రాజు, గ్యార దివ్యదాస్, చెట్టిగారి రాజేష్ భక్తులకు విజ్ఞప్తి చేశారు.

## సీపీఎం మండల కార్యదర్శిని పరామర్శించిన సీపీఐ నాయకులు

**అనారోగ్యంతో ఉన్న ఏర్పుల నర్సింహను స్వగృహంలో కలిసి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న ఆందోజు రవీంద్రచారి**



**విశాల భారతి, అబ్దుల్లాపూర్‌మెట్ :** రంగా రెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండల సీపీఎం కార్యదర్శి ఏర్పుల నర్సింహ అనారోగ్యంతో ఉన్న విషయం తెలుసుకున్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్రచారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి ఆయన స్వగ్రామానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఏర్పుల నర్సింహ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న నాయకులు, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అవసరమైన వైద్య చికిత్సలు తీసుకుని పూర్తి ఆరోగ్యంతో ప్రజా ఉద్యమాల్లో తిరిగి చురుకుగా పాల్గొనాలని కోరుతూ ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు గుండెపు శివకుమార్, ధూపం నిరంజన్‌తో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మరోసారి ప్రతిభ చాటిన సిబిఐటి

**విశాలభారతి:**

తెలంగాణలోని ప్రముఖ స్వయంప్రతిపత్తి ఇంజినీరింగ్ విద్యాసంస్థ చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ , హైదరాబాద్ మరో అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. టిజి ఈఏపిసెట్-2026 తొలి విడత కౌన్సెలింగ్‌లో తెలంగాణ రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా రాష్ట్ర ర్యాంక్-1 సాధించిన విద్యార్థిని కుమారి ఎమ్ ఋషి సిబిఐటి లో సిఎస్ఈ విభాగంలో చేరటం సంస్థకు తన కు ఎంతో సంతోషంగా వున్నదిని ఒక ప్రకటలో తెలిపారు. ఈ సందర్భంగా సిబిఐటి యాజమాన్యం ఆనందం వ్యక్తం చేస్తూ, ఈ విశిష్ట విజయానికి గౌరవనీయులైన సిబిఐటి యాజమాన్యం అందిస్తున్న నిరంతర ప్రోత్సాహం, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.వి. నరసింహులు గారి దూరదృష్టి కలిగిన డైనమిక్ నాయకత్వం, క్రమశిక్షణతో కూడిన విద్యా వాతావరణం, అంకితభావంతో పనిచేస్తున్న అధ్యాపక బృందం, అత్యాధునిక ప్రయోగశాలలు, పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన బోధన-శిక్షణ, వినూత్న పరిశోధనలకు ప్రాధాన్యం, అత్యుత్తమ ప్లేస్‌మెంట్ అవకాశాలు మరియు విలువల ఆధారిత విద్య ప్రధాన కారణాలని పేర్కొంది. దేశంలోని ప్రముఖ సంస్థలతో భాగస్వామ్యాలు, పరిశ్రమలతో అనుసంధానమైన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, పరిశోధనలకు ప్రోత్సాహం, స్టార్టప్ సంస్కృతికి మద్దతు, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణమైన విద్యా విధానాలు సిబిఐటి ను విద్యార్థుల తొలి ఎంపికగా నిలబెడుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం రాష్ట్రంలోని అత్యుత్తమ ప్రతిభావంతులైన విద్యార్థులు సిబిఐటి ను ఎంపిక చేసుకోవడం ద్వారా సంస్థ విద్యా ప్రమాణాలు, నాణ్యత, విశ్వసనీయత మరింత బలపడుతున్నాయని యాజమాన్యం తెలిపింది. తల్లిదండ్రులు, విద్యార్థులు సంస్థపై ఉంచుతున్న విశ్వాసానికి ఈ ఫలితాలు నిదర్శనమని పేర్కొంది. సిబిఐటి - క్రమశిక్షణ, నాణ్యత, ప్రతిభకు తొలి ఎంపిక అనే నినాదాన్ని మరోసారి సార్థకం చేస్తూ, ప్రపంచ స్థాయి సాంకేతిక నైపుణ్యాలు, ఉన్నత విలువలు, సామాజిక బాధ్యత కలిగిన ఇంజినీర్లను తీర్చిదిద్దడంలో సిబిఐటి తన కృషిని మరింత విస్తరించనున్నట్లు యాజమాన్యం తెలిపింది.






## విద్యార్థి యువశక్తి గర్జనలో తుంగతుర్తి బీఆర్ఎస్ శ్రేణుల భాగస్వామ్యం

### కేటీఆర్ పిలుపుతో ఇంద్రపార్క్ ధర్నా చౌక్‌కు

### గుమ్మడవెల్లి గ్రామం నుంచి నాయకులు, కార్యకర్తల తరలింపు

**విశాల భారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** హైదరాబాద్‌లోని ఇంద్రపార్క్ ధర్నా చౌక్ వద్ద బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు (కేటీఆర్) ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థి యువశక్తి గర్జన కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆకుల సత్యం, వరికుప్పల రమేష్ ఆధ్వర్యంలో కోడూరు సాయి, రాజు, మహేష్ గౌడ్, కృష్ణతో పాటు పలువురు కార్యకర్తలు హైదరాబాద్‌కు చేరుకుని కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు వారి హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ చేపట్టిన ఈ కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా గుమ్మడవెల్లి గ్రామ నాయకులు మాట్లాడుతూ.. విద్యార్థులు, యువత ప్రయోజనాల కోసం చేపట్టే ఉద్యమాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ కేటీఆర్ ప్రసంగానికి సంఘీభావం ప్రకటించారు.

## నీట్ వివాదంపై విద్యార్థుల ఆగ్రహం

- అబ్దుల్లాపూర్‌మెట్‌లో ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు డిమాండ్



**విశాల భారతి, అబ్దుల్లాపూర్‌మెట్ :** నీట్ పరీక్ష ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు భూక్యా వినోద్ నాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శివ డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘాల పిలుపు మేరకు అబ్దుల్లాపూర్‌మెట్ మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ మండల కమిటీల ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలను బంద్ నిర్వహించి విద్యార్థులతో భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు. ఢిల్లీలో పార్లమెంట్ సమీపంలో నిరసన తెలిపిన విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌కు వ్యతిరేకంగా ఈ ఆందోళన నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా భూక్యా వినోద్ నాయక్, శివ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీకి వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులు, తల్లిదండ్రులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శించారు. ఢిల్లీలో జరిగిన ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్, సుప్రీంకోర్టు సుమోటోగా స్పందించి సమగ్ర విచారణ జరిపించాలని, విద్యార్థులపై దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే నీట్ పరీక్షను పూర్తిగా రద్దు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యవర్గ సభ్యులు ఆందోజు నిఖిల్, సత్యం, అరవింద్, వెంకట్, దుర్గాప్రసాద్, చందు, మధు యాదవ్, క్రిష్, ఎస్ఎఫ్ఐ నాయకులు సాయి, పాషా, రోహిత్, చరణ్‌తో పాటు విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వర్షా భావ హెచ్చరిక: రైతులకు ప్రత్యామ్నాయ పంటల దిశగా కీలక సూచనలు



**రాజేంద్రనగర్, విశాలభారతి :** గండిపేట మండలం, ఖానాపూర్ రైతువేదికలో శుక్రవారం వానాకాలం-2026 అత్యవసర (కాంటింజెన్సీ) పంట ప్రణాళికపై మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వర్షాభావ పరిస్థితులు ఎదురైన సందర్భంలో రైతులు అనుసరించాల్సిన ప్రత్యామ్నాయ పంటలు, తేమ సంరక్షణ చర్యలు, ఎరువుల యాజమాన్యం వంటి అంశాలపై అధికారులు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, జూలై 31 నుంచి ఆగస్టు 15, 2026 వరకు వర్షపాతం తక్కువగా నమోదైనట్లయితే రైతులు తక్కువ నీటి అవసరమున్న పంటలను ఎంచుకోవాలని సూచించారు. వరి పంటకు బదులుగా కూరగాయలు, పప్పుదినుసుల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. నీటి లభ్యత ఉన్న ప్రాంతాల్లో మాత్రమే వరి సాగు చేపట్టాలని, నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో ప్రత్యామ్నాయంగా కూరగాయలు సాగు చేయాలని సూచించారు. తేమ కొరత ఉన్న సమయంలో అధిక నత్రజని ఎరువుల వినియోగాన్ని నివారించాలని, భూమిలో తేమ ఉన్నప్పుడు మాత్రమే యూరియా వేయాలని రైతులకు తెలియజేశారు. అదేవిధంగా ఆగస్టు 15 నాటికి వర్షాలు సాధారణ స్థాయికి చేరుకోకపోతే పశుగ్రాస అవసరాల కోసం ఫోడర్ జొన్న లేదా మల్టీకట్ పశుగ్రాస పంటలను సాగు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి ఎన్. కవిత, పీఏసీఎస్ ఛైర్మన్ టి. కృష్ణ, ఏఈఓ టి. గీత, ఉద్యానవన శాఖ అధికారి నర్సింహా మరియు పలువురు రైతులు పాల్గొన్నారు.

## బిజెపి అధ్యక్షుడు కౌన్సిలర్లతో మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేత



**విశాలభారతి, ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం రోజు భారతీయ జనతా పార్టీ ఆర్మూర్ పట్టణ అధ్యక్షుడు మందుల బాలు, బిజెపి మున్సిపల్ కౌన్సిలర్లతో కలిసి ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఆషాడ మాసంలో ప్రజలు పోచమ్మ దేవాలయాలకు వనభోజనాలకు వెళ్తారు, కావున వారికి వసతులు కల్పించాలని కోరడం జరిగిందన్నారు. ఇందులో ముఖ్యంగా రోడ్లపై మొరం వేయడం, మంచినీటి సౌకర్యం కల్పించడం, టెంట్ సామాగ్రి వసతి కల్పించడం, పిచ్చి మొక్కలు ఉంటే వాటిని తొలగించడం ట్రాక్టర్ తో చదను చేయించడం వంటి కార్యక్రమాలు వెంటనే తక్షణమే చేయాలని హిందూ పండగలకు మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఇతర మతస్తులకైతే ఆగమేఘాలపై వసతులు కల్పించడం వెనుక వ్యత్యాసం ఏంటని ప్రశ్నించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు యామాద్రి కవితా భాస్కర్, బొట్టు రాజు, ఖాందేష్ ప్రశాంత్, శ్రావణ్, పోచంపాడు శీను, పాన్ శీను, దొండి ఈశ్వర్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్కాలర్‌షిప్స్ బకాయిలపై మండి పడ్డ ఏబీవీపీ





### ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా దిష్టిబొమ్మ దహనం

**రాజేంద్రనగర్, విశాల భారతి :**

పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ ) ఆధ్వర్యంలో శంషాబాద్ జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో విద్యార్థి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కోటి ప్రదీప్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ.11,000 కోట్ల స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉండటం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని తీవ్రంగా విమర్శించారు. విద్యార్థుల హక్కులను కాలరాస్తూ వారి భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన లక్ష్యం విద్యార్థులకు నాణ్యమైన విద్య, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమేనని, కానీ ప్రభుత్వాలు మారినా విద్యార్థుల సమస్యలు మాత్రం అలాగే కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఉచిత పథకాల కంటే విద్యార్థుల విద్యకు ప్రాధాన్యతనిస్తూ పెండింగ్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ ప్రభుత్వం ఇచ్చే భిక్ష కాదని, అవి విద్యార్థుల రాజ్యాంగబద్ధమైన హక్కులని స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. రాజకీయ స్వార్థాల కోసం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడితే ఏబీవీపీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ జిల్లా కన్వీనర్ దార పవన్ కళ్యాణ్, కార్యవర్గ సభ్యులు భరత్, మహానగర్ కార్యవర్గ సభ్యులు సంజయ్, వేణు, పవన్, తిరుపతి తదితరులు, పలువురు విద్యార్థి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడలో ఘనంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు



- 'గిఫ్ట్ ఏ స్మైల్'లో భాగంగా ఇద్దరు విద్యార్థులకు స్కూల్ ఫీజుల చెల్లింపు
- మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య, రక్తదాన శిబిరం

**మేడిపల్లి విశాల భారతి**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) పుట్టినరోజు పురస్కరించుకుని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పీర్జాదిగూడ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా పార్టీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలతో కలిసి కేక్ కట్ చేసి కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మాజీ మంత్రి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన దూరదృష్టి కలిగిన నాయకుడని కొనియాడారు. ఐటీ, పారిశ్రామిక, పట్టణాభివృద్ధి రంగాల్లో తెలంగాణను దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చేందుకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు, పెట్టుబడుల ఆకర్షణ, మౌలిక వసతుల కల్పన, మున్సిపల్ సేవల ఆధునికీకరణ, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చూపిన చొరవ ఆదర్శనీయమని అన్నారు. రాజకీయ నాయకుడిగానే కాకుండా సమాజ సేవకు ప్రాధాన్యం ఇచ్చే వ్యక్తిగా కేటీఆర్ ఎన్నో సేవా కార్యక్రమాలకు ప్రేరణగా నిలిచారని, ఆయన జన్మదినాన్ని ప్రతి ఏడాది సేవా దినోత్సవంగా నిర్వహించడం బీఆర్ఎస్ కార్యకర్తల సంప్రదాయంగా మారిందని పేర్కొన్నారు. 'గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమంలో భాగంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన సుబ్రత్ పరిహరి, కిరణ్ కులకర్ణి కుటుంబాల ఇద్దరు విద్యార్థుల స్కూల్ ఫీజులను చెల్లించి వారి విద్యాభ్యాసానికి అండగా నిలవడం సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా TX హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం, రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో వందలాది మంది ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకోగా, పలువురు యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి సామాజిక బాధ్యతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కొల్తూరి మహేష్, మధుసూదన్ రెడ్డి, కౌడే పోచయ్య, సీనియర్ నాయకులు. డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థుల హక్కుల కోసం కేటీఆర్ పోరాటం: ఇందిరా పార్క్ ధర్నాలో పోటెత్తిన BRSV శ్రేణులు



**విశాల భారతి:** విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న అణచివేత ధోరణికి వ్యతిరేకంగా, అలాగే ఢిల్లీతో పాటు దేశవ్యాప్తంగా పోరాడుతున్న విద్యార్థులకు మద్దతుగా భారత్ రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం (BRSV) పిలుపునిచ్చిన ధర్నా కార్యక్రమం ఇందిరా పార్క్ వద్ద ఘనంగా జరిగింది. BRS వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి శ్రీ K.T. రామారావు (కేటీఆర్) ఈ నిరసన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థుల పోరాటానికి సంపూర్ణ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, విద్యార్థుల హక్కులను కాలరాసేలా కేంద్రం వ్యవహరిస్తోందని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడానికి ప్రతీ ఒక్కరూ గొంతు విప్పాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులపై జరుగుతున్న అన్యాయాన్ని BRS పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని స్పష్టం చేశారు.

**నార్సింగ్ సర్కిల్ నుండి భారీగా తరలివచ్చిన కేడర్**

నార్సింగ్ సర్కిల్ BRSV అధ్యక్షుడు కె. విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, విద్యార్థులు, మహిళలు పెద్ద ఎత్తున ఈ ధర్నా కార్యక్రమానికి తరలివెళ్లారు. కార్యక్రమం అనంతరం విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... "విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం కోసం కేటీఆర్ గారి నాయకత్వంలో జరుగుతున్న ఈ ఉద్యమానికి నార్సింగ్ సర్కిల్ నుంచి సంపూర్ణ మద్దతు ఇస్తున్నాం. ఈ నిరసన కార్యక్రమాన్ని మా BRSV బృందం విజయవంతం చేసింది" అని వెల్లడించారు.

**హాజరైన ముఖ్య నాయకులు:**

ఈ కార్యక్రమంలో నార్సింగ్ సర్కిల్ నుంచి విష్ణువర్ధన్ రెడ్డితో పాటు మైనారిటీ అధ్యక్షుడు షేక్ ముక్తార్, శ్రీనివాస్, గణేష్ ముదిరాజ్, పెద్దపులి కిషన్, గణేష్ రెడ్డి, మల్లేష్, చిరంజీవి, దాస్, శ్రీకాంత్ రెడ్డి, సంతోష్, మహేష్, జైసింహ, మహేందర్, ప్రకాష్, ఆసిఫ్, ఇమ్రోజ్, అరుణలతో పాటు మహిళా అధ్యక్షురాలు అనూష, మైనారిటీ అధ్యక్షురాలు బేగం తదితర ముఖ్య నాయకులు, భారీ సంఖ్యలో మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యోగా మాస్టర్ ఉప్పు రవీందర్‌కు ఎమ్మెల్యే ఘన సన్మానం



**విశాల భారతి, భైంసా :** నిర్మల్ జిల్లా భైంసా మండలం లోని ఇలేగామ్ గ్రామానికి చెందిన యోగా మాస్టర్ ఉప్పు రవీందర్ ఇటీవల నేషనల్ ఎడ్యుకేటర్ ఐకాన్ అవార్డు అందుకోవడంతో ముధోల్ నియోజకవర్గంఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తమ నివాస గ్రహంలో శుక్రవారం భైంసా లో శాలువ తో సన్మానించి అభినందించారు. యోగాలో మంచి ప్రావీణ్యం పొందడం శుభపరిణామం అన్నారు. భైంసా పట్టణానికే కాకుండా జిల్లా కు తల మాణిక్యమని పేర్కొన్నారు. ఆరోగ్య వంతంగా ఉండటానికి ప్రజలకు యోగా అవశ్యకతను వివరించాల్సిందిగా సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ అమోల్, నాయకులు చింతపండు మహేష్, శివాజీ పటేల్, పలువురు సర్పంచ్ లు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ వైఖరిని మానుకోవాలి



**విశాల భారతి, బాసర :** నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీ వైస్ ప్రెసిడెంట్ మమ్మాయి రమేష్ మాట్లాడుతూ, నీట్ పరీక్ష పేపర్ లీకేజ్ ఘటనపై దేశవ్యాప్తంగా విద్యార్థులు శాంతియుతంగా నిరసనలు తెలుపుతుండగా వారిపై ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద లాఠీచార్జ్ చేయడం తీవ్రంగా ఖండనీయమని అన్నారు. నీట్ పేపర్ లీకేజ్ వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన పరీక్షల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో పారదర్శకత, భద్రతను పెంపొందించేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని, పరీక్షల నిర్వహణలో లోపాలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులపై బలప్రయోగం చేయకుండా వారి సమస్యలను ప్రజాస్వామ్య పద్ధతిలో పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో బాసర టౌన్ అధ్యక్షుడు రాజేశ్వర్ దేశాయి, మాజీ జనరల్ సెక్రటరీ సంజీవ్ రావు దేశ్‌ముఖ్, ఆత్మ డైరెక్టర్ జలీల్, 10వ వార్డు సభ్యుడు నానం సాయిలు, నాయకులు ఖలీల్, జంగం రాజేందర్, సీహెచ్ నాగరాజు, నానం నర్సయ్య, రామదాస్, భుమన్నోల్ల అశోక్, గురప్ప శంకర్, ఎస్కే విక్రమ్, విశ్వనాథ్ దేశ్‌ముఖ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల నిర్మాణాలకు నిధుల మంజూరు

### ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్



**విశాలభారతి, కుంటాల :** నిర్మల్ జిల్లా కుంటాల మండలం లోని లింబా ( బి ) కోతుల్ గాం, భైంసా మండలం కుంసర గ్రామాల్లో ఆలయాల నిర్మాణాలకు నిధులు మంజూరు కావడంతో పాటు టెండర్ ప్రక్రియ పూర్తి కావడం జరిగిందని శుక్రవారం ముధోల్ నియోజకవర్గం ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలియజేశారు. భైంసా లోని తన నివాసం లో అయన ఈ విషయాన్ని వెల్లడించారు. లింబా బి గ్రామంలో శివాలయ నిర్మాణానికి 10 లక్షల రూపాయల నిధులు, భైంసా మండలంలోని కోతుల్ గ్రామంలో బీరప్ప ఆలయానికి 10 లక్షల రూపాయల నిధులు కుంసర గ్రామంలో హనుమాన్ ఆలయానికి 10 లక్షల రూపాయల నిధులు ఇవ్వడం జరిగిందన్నారు.. నిధులు మంజూరు చేసిన ప్రభుత్వానికి, ఇంచార్జి మంత్రి, దేవాదాయ శాఖ మంత్రి కి స్థానిక ఎమ్మెల్యే రామారావు పటేల్ ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు.

## ఎస్‌బీఐలో ఉన్న ఖాతాదారులు ప్రతి ఒక్కరు రీకేవైసీ చేసుకోవాలి

**విశాలభారతి, బాసర :** నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలోని శుక్రవారం ఎస్‌బీఐ బ్యాంకులు ఉన్న ప్రతి ఖాతాదారులు రీ కేవైసీ, చేసుకోవాలని బాసర బ్రాంచ్ మేనేజర్ జి. అశోక్ కుమార్ పేర్కొన్నారు ఈ సందర్భంగా శుక్రవారం బ్యాంకు సిబ్బంది మండల ప్రజలకు రీకేవైసీ (ReKYC)పై అవగాహన కల్పిస్తున్నారు. కస్టమర్ల వద్దకే వెళ్లి రీకేవైసీ ప్రక్రియను పూర్తి చేయడంతో పాటు వాట్సాప్ బ్యాంకింగ్ సేవల వినియోగంపై సూచనలు అందిస్తున్నారు. అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఓటీపీలు, బ్యాంకు వివరాలను ఎవరికీ వెల్లడించవద్దని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ వినూత్న కార్యక్రమాన్ని స్థానికులు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బందితోపాటు ఖాతాదారులు ఆ గ్రామానికి చెందిన రైతులు తదితరులు పాల్గొన్నారు.





# 40కోట్లతో విల్లా కొనుగోలు

దక్షిణాది లేడీ సూపర్‌స్టార్‌గా అభివర్ణించే నయనతార ప్రస్తుతం ఎనిమిది సినిమాలతో బిజీగా ఉంది. కథానాయికగా కెరీర్ మొదలుపెట్టి ఇరవై మూడేండ్లు గడుస్తున్నా ఆమెకున్న క్రేజ్ ఏమాత్రం తగ్గడం లేదు. ఒక్కో సినిమాకు 15కోట్ల వరకూ రెమ్యునరేషన్ అందుకుంటూ దక్షిణాదిలోనే అగ్రస్థానంలో కొనసాగుతున్నది. తాజాగా నయనతార చెన్నైలోని పోయెస్ గార్డెన్ ఏరియాలో 40కోట్ల ఖరీదైన విల్లాను కొనుగోలు చేసింది. రజనీకాంత్, ధనుష్‌తో పాటు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు నివసించే పోయెస్ గార్డెన్‌లో నయనతార ఇల్లు కొనుగోలు చేయడం చెన్నై సినీవర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. త్వరలో కుటుంబంతో కలిసి నయనతార ఈ ఇంటిలోకి మారబోతున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఆమె యశ్ 'టాక్సిక్'తో పాటు బాలీవుడ్‌లో సల్మాన్‌ఖాన్‌తో కలిసి ఓ చిత్రంలో నటిస్తున్నది. నయనతార తాజా చిత్రం 'హాయ్' ఆగస్ట్ 14న విడుదలకు సిద్ధమవుతున్నది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gangarapu Vijay. RNI No APTEL/2010/32877.